



Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 276 | ఆదివారం 29 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## సౌదీ యువరాజుతో
# ప్రధాని మోడీ చర్చలు

**- స్వేచ్ఛగా నౌకల రాకపోకలపై ఏకాభిప్రాయం**



**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం:**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోడీ శనివారం యువరాజు, సౌదీ అరేబియా ప్రధాని ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్లో చర్చించారు. నౌకల రవాణా స్వేచ్ఛగా జరిగేలా చూడాల్సిన ఆవశ్యకతను అంగీకరించారు. ప్రాంతీయ ఇంధన వసతులు, లక్ష్యాలపై జరుగుతున్న దాడులను భారత్ ఖండిస్తోందని పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. నౌకలు ప్రయాణించే మార్గాలను తెరిచి వుంచి, సురక్షితంగా వుండేలా చూడాల్సి వుందన్నారు. ఈ విషయమై ఇరువురు నాయకుల మధ్య అంగీకారం నెలకొందన్నారు. సౌదీ అరేబియాలోని భారతీయుల భద్రతకు, సంక్షేమానికి వారు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

- మిగతా 2లో..

# మలుపు తిరిగిన పోరు

- యుద్ధ క్షేత్రంలోకి హౌతీలు..
- ఇజ్రాయిల్‌పై బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం
- సౌదీలో అమెరికా స్థావరంపై ఇరాన్ దాడి
- దెబ్బతిన్న రీఫ్యూయలింగ్ విమానాలు..పలువురికి గాయాలు
- పోర్టులు, ఎయిర్‌పోర్టులే లక్ష్యంగా టెహ్రాన్ భీకర దాడులు



**టెహరాన్– సూర్య వాస్తవం:**

ఇరాన్ యుద్ధం ఐదో వారంలో ప్రవేశించిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. పశ్చిమాసియాలో గత నెల 28న మొదలైన పోరు శనివారం కొత్త మలుపు తిరిగింది. యుద్ధం మొదలైన తర్వాత తర్వాత తొలిసారిగా యెమన్‌కు చెందిన హౌతీలు రంగంలోకి దిగారు. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌కు దక్షిణాన ఉన్న ఇజ్రాయిల్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించారు. లక్ష్యాలను సాధించే వరకూ సైనిక చర్యలను కొనసాగిస్తామని ప్రకటించారు. ఇరాన్, లెబనాన్, ఇరాక్, పాలస్తీనా భూభాగాలపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులకు ప్రతీకారంగా పోరు ప్రారంభించామని తెలిపారు. యెమన్‌కు ఆవల ఉన్న లక్ష్యాలపై కూడా దాడి చేసే సామర్థ్యం తమకు ఉన్నదని హైతీలు ఈ చర్య ద్వారా నిరూపించుకున్నారు. అరేబియన్ ద్వీపకల్పం, ఎర్ర సముద్రం పరిసరాలలో ప్రయాణించే నౌకలను

- మిగతా 2లో..

## అక్రమ మైనింగ్‌పై
# సీబీసీఐడీ విచారణ

- అందరి నిగ్గుతేలుస్తాం.. ఒక్కొక్కరి సంగతి చూస్తాం
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నివేదిక బయటపెడతాం
- 2014 జూన్ 2 నుంచి లీజు నిర్ణయాలపై దర్యాప్తు
- బీఆర్ఎస్ హయాంలో హరీశ్‌రావు, కేటీఆర్ అక్రమాలు
- మంత్రులను బెదిరించి లొంగదీసుకోవాలనే ప్రయత్నం
- పొంగులేటికి రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధం లేదు
- ఆస్తి తగాదాలతో కవితను బయటికి పంపిన కేటీఆర్
- అసత్య ఆరోపణలు చేస్తే నన్ను ఉరితీయండి : అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి
- పొంగులేటి రాజీనామా చేయాలి.. రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాలపై హౌజ్‌కమిటీ వేయాలి..
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి : బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు




**హైదరాబాద్– సూర్య వాస్తవం:**

అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. 2014, జూన్ రెండు నుంచి ఇప్పటి వరకు ఇసుక, అక్రమ మైనింగ్ నిర్ణయాలపై దర్యాప్తు జరుపుతామని వివ రించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నివేదికను బయటపెడతామన్నారు. అందరి నిగ్గుతేలుస్తామనీ, ఒక్కొక్కరి సంగతి చూస్తామని అన్నారు. శనివారం అసెంబ్లీలో పద్దులపై చర్చ సంద ర్భంగా అక్రమ మైనింగ్ వ్యవహారంపై సభ దద్దరిల్లింది. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడంతో సభ వేడెక్కింది. బీఆర్ఎస్ సభ్యులు వెల్‌లోకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. అక్కడే కొందరు బైఠాయించారు. చప్పట్లు కొడుతూ పొంగులేటి రాజీనామా చేయాలనీ, తప్పు చేయకుంటే హౌజ్ కమిటీ వేయడానికి భయమెందుకు అని నినాదాలు చేశారు.
బీఆర్ఎస్ సభ్యులు వారి స్థానాల్లో కూర్చోవాలనీ, వెల్‌లోకి వచ్చి నినాదాలు చేయడం సరైంది కాదని ప్యానెల్ స్పీకర్ బాలునాయక్,

- మిగతా 2లో..

## అమరావతి నగరం
# ఆంధ్రప్రదేశ్ ఆత్మ...

**- ఎవరూ టచ్ చేయలేరు: సీఎం చంద్రబాబు**





**అమరావతి– సూర్య వాస్తవం:**

ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే రాజధాని... అది అమరావతేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి అజేయం, అద్భుతం, అజరామరమని అభివర్ణించారు. అమరావతిని ఎవరూ టచ్ చేయలేరని పునరుద్ఘాటించారు. శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శుక్రవారం శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, అమరావతి ఆంధ్రప్రదేశ్ ఆత్మ అని, రాష్ట్ర భవిష్యత్తుకు పునాది అని అభివర్ణించారు.

**అమరావతికి చట్టబద్ధత**

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్–5(2)ను సవరించాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని కోరారు. చట్టంలో రాజధానిని పేర్కొనేచోట 'ఎట్ అమరావతి' అనే పదాన్ని చేర్చాలని ప్రతిపాదించారు. సీఆర్డీఏ చట్టం ప్రకారం నోటిఫై చేసిన ప్రాంతాలన్నిటికీ రాజధాని పరిధి వర్తింపజేసేలా చట్ట సవరణ చేయాలని కోరారు. శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌తో పాటు కేంద్ర హోంమంత్రికి పంపించారు. ఈ తీర్మానం ప్రతుల్ని కేంద్ర హోంశాఖ కార్యదర్శికి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా

- మిగతా 2లో..




## వైసీపీ అధికారంలోకి
# వచ్చే ప్రసక్తే లేదు

- రాజకీయ స్థిరత్వం ఉంటే పెట్టుబడులొస్తాయి
- శాసనసభలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

3లో

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని..

**అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం : మంత్రి లోకేష్**



**అమరావతి – సూర్య వాస్తవం**

ఒకే రాష్ట్రం... ఒకే రాజధాని..అభివృద్ధి వికేంద్రీకరణే తమ విధానం అని మంత్రి లోకేష్ అన్నారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై శనివారం జరిగిన చర్చ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ .... రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయని అన్నారు. ఇక్కడి భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధానిని నిర్మించాలని చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. అభివృద్ధిలో ఒకప్పుడు అనంతపురం చివరి స్థానంలో ఉండేదని, కియా పరిశ్రమ వచ్చాక.. అనంతపురం ఐదో స్థానంలోకి వచ్చిందని తెలిపారు. " హార్టీకల్చర్ ద్వారా సిఎం చంద్రబాబు రాయలసీమను అభివృద్ధి చేశారు. ఉత్తరాంధ్రకు అనేక పరిశ్రమలను తీసుకొచ్చారు.

- మిగతా 2లో..



## బాధ్యతలు చేపట్టిన
# సిఆర్‌డిఎ నూతన కమిషనర్

**తుళ్లూరు – సూర్య వాస్తవం:**

సిఆర్‌డిఎ నూతన కమిషనర్‌గా వి.విజయ రామరాజు శనివారం బాధ్యతలు చేపట్టారు. రాజధాని అమరావతిలోని రాయపూడి సిఆర్‌డిఎ కార్యాలయంలోని ఐదవ ఫ్లోర్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అడిషనల్ కమిషనర్ ఎ.భార్గవతేజ, ఆఫీస్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, ఇతర

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## సౌదీ యువరాజుతో
# ప్రధాని మోడీ చర్చలు

(మొదటిపేజీ తరువాయి)

ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత సౌదీ యువరాజుతో ప్రధాని ఫోన్లో చర్చలు జరపడం ఇది రెండవసారి. ప్రపంచవ్యాప్తంగా 20శాతం ఇంధన వనరులు రవాణా జరిగే అత్యంత కీలకమైన సముద్ర మార్గం హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు పట్టు వుంది. తాజా సంక్షోభం నేపథ్యంలో ఆ జలసంధిని దాటేందుకు చాలా కొద్ది నౌకలను మాత్రమే ఇరాన్ అనుమతిస్తోంది. ఈ యుద్ధం ఆరంభమైనప్పటి నుండి ఇప్పటివరకు అనేకమంది ప్రపంచ నేతలతో మోడీ మాట్లాడారు. అలాగే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా మోడీతో మాట్లాడారు. తాజా పరిస్థితులపై ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు.

## అమరావతి నగరం
# ఆంధ్రప్రదేశ్ ఆత్మ...

(మొదటిపేజీ తరువాయి)

పంపడం ద్వారా అధికారిక ప్రక్రియను పూర్తి చేశారు.

**రైతుల త్యాగం.. జగన్‌పై విమర్శలు**

రాష్ట్ర భవిష్యత్తు కోసం 34 వేల ఎకరాల భూములను త్యాగం చేసిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో భావోద్వేగంగా ప్రసంగించారు. రైతులు ఇచ్చింది కేవలం భూమి కాదని, రాష్ట్ర భవిష్యత్తును ఇచ్చారని కొనియాడారు. ఇదే సమయంలో, గత ప్రభుత్వంపై, ప్రతిపక్ష నేత జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తున్నానని చెప్పిన వ్యక్తి, అధికారంలోకి వచ్చాక రోజుకో మాటతో ఊసరవెల్లి రాజకీయాలు చేశారు. రాజ్యాంగంలో రాజధాని అనే పదం లేదని అంటారు. వీళ్లకు ఏదైనా ప్రత్యేక రాజ్యాంగం ఉందా? వీళ్లు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అనుసరిస్తారు, దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని" అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. అమరావతికి రుణాలు రాకుండా ప్రపంచ బ్యాంకుకు ఈ-మెయిల్స్ పంపడం వంటి కుట్రలకు పాల్పడ్డారని ఆరోపించారు.

**చారిత్రక నేపథ్యం.. కోల్పోయిన రాజధానులు**

తెలుగువారి చారిత్రక వైభవాన్ని గుర్తుచేస్తూ, కృష్ణానది తీరంలోని అమరావతిని రాజధానిగా చేసుకుని శాతవాహనులు పాలించారని చంద్రబాబు అన్నారు. బ్రిటిష్ మ్యూజియంలో సైతం 'అమరావతి గ్యాలరీ' మన ఘన చరిత్రకు నిదర్శనమని చెప్పారు. బ్రిటిష్ పాలనలో మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రాభవాన్ని కోల్పోయామని, పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ఆ తర్వాత హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని, ఇప్పుడు విభజనతో దాన్ని కూడా కోల్పోయి అమరావతిని నిర్మించుకుంటున్నామని వివరించారు. రాజధానులు కోల్పోతూ వివక్ష, అవమానాలు భరిస్తూ వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు.

**గత ఐదేళ్ల విధ్వంసం**

2019లో ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం.. ప్రజావేదికను కూల్చివేసి విధ్వంస పాలనకు నాంది పలికిందని చంద్రబాబు ఆరోపించారు. అమరావతిని నాశనం చేసి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టారని మండిపడ్డారు. రాజధాని కోసం పోరాడిన రైతులపై లాఠీలతో కొట్టి, బూట్లతో తన్ని, అక్రమ కేసులు పెట్టి 'కీచకపర్వం' సాగించారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల బిల్లును శాసన మండలిలో అడ్డదారిలో ఆమోదింపజేయాలని చూసినా, న్యాయస్థానాలు అడ్డుకున్నాయని గుర్తుచేశారు. ఈ తుగ్లక్ నిర్ణయాల వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా పోయాయని విమర్శించారు.

**హైదరాబాద్ స్ఫూర్తి.. అమరావతి భవిష్యత్**

తాను విజన్-2020తో సైబరాబాద్‌ను ఇటుక ఇటుక పేర్చి నిర్మించానని, దాని ఫలితంగానే హైదరాబాద్ నగరం దేశంలోనే 'మోస్ట్ లివబుల్ సిటీ'గా నిలిచి, రూ.1.05 లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూరుస్తోందని చంద్ర బాబు తెలిపారు. అదే స్ఫూర్తితో అమరావతిని కూడా దేశం గర్వించేలా 'బ్లూ అండ్ గ్రీన్ సిటీ'గా, భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. రాజధాని ఒకటే అయినా, అభివృద్ధిని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తామని, విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. 2028 నాటికి పనులన్నీ పూర్తి చేసి అమరావతికి ఒక సంపూర్ణ రూపాన్ని తీసుకువస్తామని చంద్రబాబు శాసనసభకు హామీ ఇచ్చారు.

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలకు ముందు రాజధానిగా అమరావతి ఉంటుందని జగన్ ప్రకటించారు. ఎన్నికల్లో 151 సీట్లు గెలిచాక.. రాజధానిపై ప్లేటు ఫిరాయించారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. మూడు రాజధానుల బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపినందుకు మమ్మల్ని దూషించారు. ఉత్తరాంధ్రకు జగన్ ఏమైనా చేశారా..? ఆయన ఉండేందుకు ఒక ప్యాలెస్ కట్టుకున్నారు. అమరావతి రైతులకు అబద్ధం చెప్పినందుకు జగన్ క్షమాపణ చెప్పాలి. అమరావతి కోసం రైతులు పోరాడారు. ఎప్పుడూ గడప దాటని మహిళలూ పోరాడారు. రాజధానిలో తిరగాలంటే జగన్ పరదాలు కట్టుకొని తిరిగేవారు. తప్పు చేశానని జగన్‌కు తెలుసు కాబట్టే.. పరదాల చాటున తిరిగారు. ఆందోళన చేస్తున్న మహిళలను జుట్టుపట్టుకొని లాగారు. ఒకే రాష్ట్రం... ఒకే రాజధాని..అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం. రైతుల పోరాటాలను కవరేజ్ చేస్తున్న ఈటీవీ విలేఖరిపై రేప్ కేసు పెట్టారు. అమరావతి రైతులకు అండగా నిలబడిన మమ్మల్ని దూషించారు. వైసిపి హయాంలో చంద్రబాబుపై దాడి చేసేందుకూ యత్నించారు. భూమిపై ఎవరూ శాశ్వతం కాదు.. వ్యవస్థలే శాశ్వతం. చంద్రబాబు తర్వాత వచ్చిన సిఎంలందరూ హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు. 2019లో వచ్చిన జగన్ మాత్రం ఏపీని విధ్వంసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా సంస్థలు భయపడుతున్నాయి. మళ్లీ జగన్ వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. ఏపీకి ప్రస్తుతం 25 శాతం పెట్టుబడులు వస్తున్నాయి. జగన్ రాకపోయి ఉంటే 50 శాతం వచ్చేవి. ఏపీకి ఇన్ని పెట్టుబడులు వస్తాయని జగన్ కూడా ఊహించలేదు. అందరూ గర్వపడేలా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌ను తీసుకొస్తున్నాం." అని మంత్రి లోకేష్ అన్నారు.

## బాధ్యతలు చేపట్టిన
# సిఆర్‌డిఎ నూతన కమిషనర్

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్య అధికారులు నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం వివిధ విభాగాల ప్రధాన అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు.

# మలుపు తిరిగిన పోరు

(మొదటిపేజీ తరువాయి)

అడ్డుకునే సామర్థ్యం హౌతీలకు ఉంది. 2023 అక్టోబర్ 7 తర్వాత గాజాలో హమాస్‌కు మద్దతుగా వారు జల రవాణాను అడ్డుకున్న విషయం తెలిసిందే. హర్మూజ్ జలసంధిపై ఇరాన్‌కు పట్టు ఉండగా సూయజ్ కెనాల్‌కు దారితీసే బాబ్ అల్-మందబ్ జలసంధిపై హౌతీలకు నియంత్రణ ఉంది.

**సౌదీలో దెబ్బతిన్న అమెరికా రీఫ్యూయలింగ్ విమానాలు...పలువురికి గాయాలు**

గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై దాడులను ఇరాన్ ముమ్మరం చేసింది. సౌదీ అరేబియాలోని కీలక అమెరికా స్థావరంపై ఆరు క్షిపణులు, 29 డ్రోన్లతో శుక్రవారం పెద్ద ఎత్తున దాడి జరిపింది. ఈ దాడిలో పదిహేను మంది అమెరికా సైనికులు గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. దాడిలో అనేక అమెరికా రీఫ్యూయలింగ్ విమానాలు దెబ్బతిన్నాయి. ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని ఇరాన్ దాడి చేసిందని అమెరికా అధికారి ధృవీకరించారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరంపై ఇరాన్ దాడి చేయడం ఇది రెండోసారి. కాగా ఒమన్ తీరంలో ఉన్న అమెరికా నౌకపై ఇరాన్ దళాలు శనివారం ఉదయం దాడి చేశాయి. ఒమన్ తీరంలో దాడి జరిగినప్పటికీ ఆ దేశం యొక్క సార్వభౌమత్వాన్ని పూర్తిగా గౌరవిస్తూనే ఈ చర్యకు దిగామని ఖతమ్ అల్-అన్బియా కేంద్ర కార్యాలయ ప్రతినిధి అబ్రహం జోల్ఫగనీ తెలిపారు.

**ఓడరేవులు, విమానాశ్రయాలు లక్ష్యంగా...**

గల్ఫ్‌లోని ఓడరేవులు, విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ శనివారం దాడులు చేసింది. అబూధాబీలోని ఖలీఫా ఓడరేవు సమీపంలో ఉన్న ఆర్థిక మండలి వద్ద మూడు దఫాలుగా మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులను గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకునే క్రమంలో శకలాలు భూమిపై పడి ఐదుగురు భారతీయులు సహా ఆరుగురు గాయపడ్డారు. ఇరాక్‌లో స్వయంప్రతిపత్తి కలిగిన కుర్దిస్థాన్ ప్రాంతంలోని ఎర్బిల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో పేలుడు సంభవించింది. ఆకాశంలో దట్టమైన పొగలు అలముకున్నాయి. ఈ విమానాశ్రయంలోనే అమెరికా కాన్సులేట్ ప్రాంగణం ఉంది. అమెరికా నేతృత్వంలోని జిహాదీ వ్యతిరేక కూటమికి చెందిన సైనిక సలహాదారులు కూడా అక్కడే ఉంటారు. కాగా డ్రోన్ దాడి కారణంగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం బాగా దెబ్బతిన్నది. విమానాశ్రయంలోని రాడార్ వ్యవస్థ ధ్వంసమైంది. ఒమన్‌లోని సలాలాహ్ ఓడరేవుపై జరిగిన డ్రోన్ దాడిలో ఓ కార్మికుడు గాయపడగా క్రేన్ స్వల్పంగా దెబ్బతిన్నది. ఇరాన్ నుంచి దూసుకొచ్చిన క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్ల దాడిలో యూఏఈలోని పారిశ్రామిక మండలిలో మంటలు చెలరేగాయి.

**ఆరు నౌకలపై దాడి చేశాం : భారీ సంఖ్యలో అమెరికా దళాలను చంపాం : ఐఆర్‌జీసీ**

పర్షియన్ గల్ఫ్ జలాలలో అమెరికా సైన్యానికి చెందిన ఆరు వ్యూహాత్మక నౌకలపై దాడులు చేశామని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) తెలిపింది. ఈ దాడులలో అమెరికా సైనికులు భారీ సంఖ్యలో చనిపోయారని చెప్పింది. 'ట్రూ ప్రామిస్-4 కింద 84వ విడత దాడులలో భాగంగా అల్-షోయెభ్ పోర్ట్, దుబాయి తీర ప్రాంతాలు, ఓడరేవు వద్ద మోహరించిన అమెరికా, ఇజ్రాయిల్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మా నౌకాదళ విభాగాలు హైబ్రిడ్ ఆపరేషన్ చేపట్టాయి. అనేక అమెరికా దళాలను హతమార్చాయి. వ్యూహాత్మక హార్డ్‌వేర్ వ్యవస్థను ధ్వంసం చేశాయి' అని ఐఆర్‌జీసీ పబ్లిక్ రిలేషన్స్ విభాగం ఓ ప్రకటనలో వివరించింది. ఖద్ర్-380 క్రూయిజ్ క్షిపణులు సహా అనేక స్వదేశీ తయారీ బాలిస్టిక్ క్షిపణులతో ఆరు అమెరికా లాండింగ్ క్రాఫ్ట్ యుటిలిటీ (ఎల్‌సీయూ)లపై దాడి చేశామని చెప్పింది. దాడుల తర్వాత మూడు నౌకలు నీట మునిగిపోయాయని, మిగిలినవి అగ్ని జ్వాలలలో చిక్కుకున్నాయని క్షేత్ర స్థాయి నుంచి సమాచారం వచ్చిందని తెలిపింది. అల్-ఖర్జ్ స్థావరంలో అమెరికా దళాలకు చెందిన అనేక రీఫ్యూయలింగ్ వాహనాలను కూడా విజయవంతంగా ధ్వంసం చేశామని పేర్కొంది. తీర ప్రాంతాలలో అమెరికా డ్రోన్ విభాగాల సిబ్బందికి చెందిన కేంద్రాలపై కమికాజ్ డ్రోన్లతో దాడి చేశామని ఐఆర్‌జీసీ తన ప్రకటనలో తెలియజేసింది.

**టెహ్రాన్‌లో పేలుళ్లు**

ఇరాన్‌పై శనివారం ఉదయమే పెద్ద ఎత్తున దాడులు చేశామని ఇజ్రాయిల్ తెలిపింది. రాజధాని టెహ్రాన్‌లో పది చోట్ల పేలుడు శబ్దాలు వినిపించాయి. పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి. సిరియా గగనతలంలోకి ప్రవేశించిన ఇరాన్ క్షిపణులను ఇజ్రాయిల్ గగనతల వ్యవస్థలు అడ్డుకొని కూల్చివేశాయి. దీంతో సిరియా రాజధాని డెమాస్కస్, దాని పరిసర ప్రాంతాలలో పేలుడు శబ్దాలు వినిపించాయి.

**మధ్యప్రాచ్యానికి మరో అమెరికా నౌక**

ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ మధ్యప్రాచ్యానికి అమెరికా ప్రభుత్వం అదనపు దళాలను తరలిస్తోంది. యుద్ధ విమాన వాహకనౌక యూఎస్‌ఎస్ జార్జ్ డబ్ల్యు బుష్ త్వరలోనే సెంట్రల్ కమాండ్‌లో చేరుతుందని వార్తలు వస్తున్నాయి. యూఎస్‌ఎస్ అబ్రహం లింకన్, యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌లను గతంలోనే మధ్యప్రాచ్యానికి అమెరికా తరలించిన విషయం, వాటిపై ఇరాన్ క్షిపణి దాడులు చేసిన విషయం తెలి సిందే. కాగా అమెరికా నౌకాదళ సిబ్బంది, పారాట్రూ పర్లు కూడా పశ్చిమాసియా సమీపానికి చేరుకున్నారు.

**మోడీకి ట్రంప్ ఫోన్... చర్చల్లో మస్క్**

ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య మంగళవారం జరిగిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ఓ అసాధారణ, ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. 'మోడీతో ట్రంప్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. వీరి సంభాషణ ఫలప్రదంగా సాగింది' అని శ్వేతసౌధం పత్రికా కార్యదర్శి కరోలిన్ లీవిట్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అయితే ఆ చర్చలో వ్యాపారవేత్త ఎలన్ మస్క్ కూడా చేరారని న్యూయార్క్ టైమ్స్ పత్రిక తెలిపింది. ట్రంప్‌తో మస్క్‌కు తిరిగి సత్సంబం ధాలు ఏర్పడ్డాయని ఈ పరిణామం సూచిస్తోందని వ్యాఖ్యానించింది. యుద్ధ సమయంలో ఇరువురు ప్రభుత్వాధినేతల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరుగుతున్నప్పుడు ఓ ప్రైవేటు వ్యక్తి అందులో తలదూర్చడం అసాధారణమని పరిశీలకులు వ్యాఖ్యానించారు. చర్చలలో మస్క్‌ను ఎందుకు అనుమతించారన్నది తెలియరాలేదు.

**యుద్ధంపై పాక్‌లో నేడు, రేపు చర్చలు**

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధంపై పాకిస్తాన్, సౌదీ అరేబియా, టర్కీ, ఈజిప్ట్ విదేశాంగ మంత్రులు ఆది, సోమ వారాలలో ఇస్లామాబాద్‌లో సమావేశమవుతున్నారు. సమావేశానికి హాజరు కావాల్సిందిగా పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తన సహచర మంత్రులను ఆహ్వానించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తత నివారణకు చేపట్టాల్సిన చర్యలు సహా పలు అంశాలపై వీరు చర్చిస్తారని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. వివిధ దేశాల విదేశాంగ మంత్రులు తమ పర్యటనలో భాగంగా పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో భేటీ అవుతారు. ఇదిలావుండగా షెహబాజ్ శనివారం ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌కు ఫోన్ చేసి తాజా పరిస్థితిపై చర్చించారు. పౌర మౌలిక సదుపాయాలు సహా ఇరాన్‌పై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను ఖండించానని ఆయన చెప్పారు. ఇరాన్ ప్రజలకు సంఘీభావం, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

**కాండ్లా టెర్మినల్‌కు చేరిన ఎల్పీజీ నౌక**

హర్మూజ్ జలసంధి మీదుగా మరో ఎల్పీజీ నౌక భారత్ చేరుకుంది. 47,000 మెట్రిక్ టన్నుల గ్యాస్‌తో ఎంటీ జగ్ వసంత్ నౌక కాండ్లాలోని వదినార్ టెర్మినల్ (జామ్‌నగర్)కు చేరుకున్నదని దీన్‌దయాళ్ పోర్ట్ అథారిటీ (డీపీఏ) తెలియజేసింది. ఈ గ్యాస్‌ను ఇతర నౌకలకు బదిలీ చేస్తామని, ఇంధన సరఫరాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పోర్ట్ అథిరిటీ చెప్పింది.

## అక్రమ మైనింగ్‌పై
# సీబీసీఐడీ విచారణ

(మొదటిపేజీ తరువాయి)

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామి పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీ అక్రమాలపై హౌజ్‌కమిటీ వేయాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేసింది. లేదంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరింది. తాను అసత్య ఆరోపణలు చేస్తే ఉరితీయాలనీ, సభ నుంచి సస్పెండ్ చేయాలని బీఆర్‌ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాకు గండి పడ్డా ఎలాంటి తప్పిదాలు జరిగినా ఎవరినీ ఉపేక్షించబోమని అన్నారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి నోటీసు ఇచ్చింది, చర్యలు తీసుకో వాలని చెప్పింది ప్రభుత్వమేనని చెప్పారు.

సీనరేజ్ ఫీజు కింద రూ.1,52,97,825, పర్మిట్ ఫీజు కింద రూ.1,22,25,446 మైనింగ్ శాఖకు ఆ కంపెనీ చెల్లించిందని వివరించారు. విపక్ష సభ్యులెవరూ దీనిపై ఫిర్యాదు చేయలేదన్నారు. ఆదాయాన్ని రాబట్టామని అన్నారు. మంత్రిపై బురద జల్లాలనీ, పైరవీలు చేసుకోవాలనీ, బ్లాక్‌మెయిల్ చేయాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బ్లాక్‌మెయిల్‌కు ఈ ప్రభుత్వం భయపడబోదని స్పష్టం చేశారు. మంత్రికి ఇందులో పాత్ర ఉంటే నోటీసులు ఇచ్చేవాళ్లమా?అని ప్రశ్నించారు. ప్రతిరూపాయి ఖజానాకు రావాలని అధికారులు పనిచేస్తున్నారని అన్నారు. సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఇసుక మాఫియాపై సంతోష్‌రావు తండ్రి రవీందర్ రావుపై, శిరీష జియో గ్రానైట్స్ అక్రమాలు, హరీశ్‌రావు తమ్ముడు మహేశ్‌రావు మిడ్‌వెస్ట్ గ్రానైట్స్ దోపిడీ, గంగుల కమలాకర్‌కు చెందిన శ్వేత గ్రానైట్స్‌పై ఈడీ విచారణ జరుగుతున్నదనీ, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గాయత్రి గ్రానైట్స్‌పై విచారణకు సిద్ధంగా ఉన్నామని వివరించారు.

రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీ తోపాటు వీటిన్నింటిపైనా సీబీసీఐడీ విచారణకు ఆదేశించారు. విచారణలో నిజాలు నిగ్గుతేలు స్తామన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో పదేండ్లపాటు ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్ పేరుతో కేటీఆర్, హరీశ్‌రావు సంపదను కొల్లగొట్టారని అన్నారు. అందుకే 2014 జూన్ రెండు నుంచి ఇసుక, మైనింగ్ లీజులు, ప్రభుత్వ నిర్ణయాలపై విచారణ జరుపుతామని చెప్పారు. లొంగని మంత్రులపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌తో మంత్రికిగానీ, వారి కుటుంబానికిగానీ ఎలాంటి సంబంధంలేదన్నారు. కేటీఆర్, కవితకు ఆస్తితగాదాలున్నాయని చెప్పారు. సొంత చెల్లెలిని ఇంటినుంచి బయటికి పంపారని అన్నారు.

**రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి : హరీశ్‌రావు**

మినరల్ డీలర్ లైసెన్స్, పీసీబీ అనుమతి లేకుండా శంషాబాద్ మండలం కోత్వాల్‌గూడలో అక్రమ మైనింగ్‌కు పాల్పడిన రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ఎల్పీ ఉపనేత టి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మొదటిసారి నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.పది వేలు జరిమానా, రెండోసారి ఉల్లంఘిస్తే రూ.25 వేలు జరిమానాతోపాటు ఏడాదిపాటు కఠిన కారాగార శిక్ష విధించాలని చట్టంలో ఉందన్నారు. లైసెన్స్, ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ మైనింగ్‌కు పాల్పడిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు పీసీబీ, మైనింగ్ శాఖలు రెండుసార్లు షోకాజు నోటీసులు పంపాయనీ, ఆ క్రషర్‌ను సీజ్ చేయాలని కోరాయని గుర్తు చేశారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ ఎవరిదో తెలియదా?అని ప్రశ్నించారు. అక్రమ మైనింగ్‌పై తాను ఎక్స్ ద్వారా ట్వీట్ చేస్తే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఓ పత్రికలో దానిపై స్పందించారని వివరించారు. మైనింగ్ ప్రాంతంలో కాంగ్రెస్ జెండా కూడా ఉందన్నారు. తాను అసత్య ఆరోపణలు చేస్తే ఉరితీయాలనీ, సభ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. కానీ రాష్ట్ర ఖజానాకు నష్టం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే తమ్ముడు తప్పు చేశారంటూ నెలరోజులు జైల్లో పెట్టారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కుటుంబానికి ఒక న్యాయం, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు మరో న్యాయమా?అని ప్రశ్నించారు. మూసీ కాలుష్యం ఉండొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని అన్నారు. పేదల ఇండ్లు కూలగొడుతున్నారని చెప్పారు. గండిపేట, ఉస్మాన్‌సాగర్ జంటజలాశయాల నీటి కాలుష్యానికి రాఘవ కన్‌స్ట్రక్షన్ కారణమని మైనింగ్ శాఖకు పీసీబీ లేఖ రాసిందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేశాక విచారణ జరపాలని కోరారు. గతంలో ఓబుళాపురం గనుల అక్రమాలపై నాగం జనార్ధన్‌రెడ్డి హౌజ్‌కమిటీ వేయాలని ప్రశ్నిం చారని గుర్తు చేశారు. నాగం చైర్మెన్‌గా నాటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హౌజ్‌కమిటీ వేశారని చెప్పారు. అదే తరహాలో ఈ ప్రభుత్వం ముందు కొచ్చి ప్రతిపక్ష సభ్యుడు చైర్మెన్‌గా హౌజ్‌కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరారు.

**చిన్నపిల్లల్లా అల్లరి సరికాదు : భట్టి**


వెల్‌లోకి వచ్చి నిరసన తెలపడం, చప్పట్లు కొట్టడంతో గతంలో సభలో ఎప్పుడైనా జరిగిందా?అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశ్నించారు. చిన్నపిల్లల్లా అల్లరి చేయడమెంటని అడిగారు. వాకౌట్ చేయడానికే వారు వెల్‌లోకి వచ్చి నిరసన తెలిపారని అన్నారు. బీఆర్‌ఎస్ సభ్యులు సభను, ప్రజాస్వామ్యాన్ని అవమానించడం సరైంది కాదన్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రి డి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఒక వ్యక్తిని, కంపెనీని లక్ష్యంగా చేసుకుని మాట్లాడడం సరైంది కాదని చెప్పారు. ఆ మంత్రి రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు డైరెక్టర్ కాదనీ, చైర్మెన్ కాదని గుర్తు చేశారు. కుటుంబ సభ్యులకు వ్యాపారాలు ఉండొద్దా?అని ప్రశ్నించారు. తప్పుడు ఆరోపణలను ఉపసంహరించుకోవాలని కోరారు. హరీశ్‌రావు స్పందిస్తూ మంత్రుల కుటుంబ సభ్యులకు వ్యాపారాలు ఉండడం తప్పు కాదన్నారు. అనుమతి లేకుండా, లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం సరైంది కాదన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ హయాం నుంచి మైనింగ్ లీజులు, ఇసుక నిర్ణయాలపై శాఖాపరమైన విచారణ జరుపుతామని చెప్పారు. హౌజ్‌కమిటీ అవసరం లేదన్నారు. సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో ఇసుక మాఫియాపై విచారణ జరుపుతామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ హయాంలో అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా రోడ్లపై ధర్నాలు చేశామని గుర్తు చేశారు

# సంపాదకీయం




## భారత్‌కు ఫుల్ ఎనర్జీ

గల్ఫ్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన కొరత ప్రపంచ మార్కెట్లను అతలాకుతలం చేసింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కొరత ఏర్పడింది. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. మరోవైపు భారత్‌లో చమురు కొరత లేకపోయినా ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. దీంతో కేంద్రం గృహ, కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచింది. అయినా ఎల్‌పీజీ సరిపడా లేకపోవడంతో కమర్షియల్ సరఫరా నిలిపివేసింది. తాజాగా ఐదు రోజుల యుద్ధ విరమణ, భారత్ ఇరాన్‌తో జరిపిన చర్చలు, ఇరుదేశాల దౌత్య సంబంధాలతో హార్మూజ్‌లో చిక్కుకున్న భారత నౌకలు భారత్‌కు వస్తున్నాయి. ఈ క్రమంలో భయాలను పటాపంచలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాబోయే 60 రోజులకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి లోటు ఉండదని, వంటగ్యాస్ (ఎల్‌పీజీ) సరఫరా కూడా యథావిధిగా సాగుతుందని స్పష్టం చేసింది. కేంద్ర పెట్రోలియం శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశంలోని ప్రతీ పౌరుడి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వచ్చే 60 రోజులకు సరిపడా స్టాక్ సిద్ధంగా ఉంది. తర్వాతి రెండు నెలలకు అవసరమైన ముడిచమురు దేశానికి చేరుతోంది. హార్మూజ్ జలసంధి మూతపడినా, ఇతర మార్గాల ద్వారా 70% క్రూడాయిల్ సరఫరా కొనసాగుతోంది. అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, ఇతర దేశాల నుంచి 8 లక్షల టన్నుల ఎల్‌పీజీ దిగుమతికి ఏర్పాట్లు జరిగాయి. వచ్చే నెల రోజుల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇరాన్ యుద్ధం కారణంగా హార్మూజ్ జలసంధి వద్ద ప్రతికూల పరిస్థితులు ఉన్నా, భారత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న 41కి పైగా దేశాల నుంచి క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంటోంది. ఇంతకు ముందు హార్మూజ్ ద్వారా వచ్చిన దానికంటే ఎక్కువ ముడిచమురు ఇప్పుడు ఇతర మార్గాల్లో వస్తోంది. దేశంలోని అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) వంధశాతం కన్నా ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి.గ్యాస్ కొరత వస్తుందనే భయంతో ప్రజలు ముందే బుక్ చేసుకోవడం వల్ల తలెత్తింది. గత కొన్ని రోజులుగా డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలిక ఆలస్యం జరిగినా, సరఫరా వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేస్తోంది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ధ్రువీకరించిందభారత్ ఇంధన భద్రత కోసం 85 శాతం క్రూడ్ ఆయిల్ దిగుమతిని 41కిపైగా దేశాల నుంచి కొనసాగిస్తోంది. రిఫైనరీలన్నీ వందశాతానికిపైగా సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. మరోవైపు 8 లక్షల టన్నుల ఎల్‌పీజీ అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా నుంచి వస్తోంది. దీంతో పెట్రోల్ 60 రోజులకు, డీజిల్ 90 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి.ప్రపంచంలో ఏం జరిగినా భారత ఇంధన భద్రతకు లోటు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పశ్చిమాసియా యుద్ధ కారణంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకతోపాటు భారత్ కూడా ఇబ్బంది పడుతోంది. ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎల్ఎన్‌జీ ఇబ్బందలు తలెత్తాయి. ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేయడంతో చమురు రవాణా ఆగిపోయింది. భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ సంధి గుండానే వస్తుంది. యుద్ధం ఇంకా పెరిగి జలసంధి పూర్తిగా మూసివేస్తే చమురు రవాణా పూర్తిగా నిలిచిపోతుంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్లాన్ బి సిద్ధం చేస్తోంది.ఏప్రిల్ నెలకు 6 కోట్ల బ్యారెళ్ల ముడి చమురును రష్యా నుంచి దిగుమతి చేస్తూ భారత్ కొత్త ఒప్పందాలు ఖరారు. అమెరికా మినహాయింపుతో (30 రోజులు) తక్కువ ధరలకు సరఫరా భద్రపరుస్తోంది, ఇది దేశ ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. దేశంలో 33 లక్షల టన్నులు పైగా చమురు, మార్కెటింగ్ కంపెనీలతో కలిపి 74 రోజుల అవసరానికి సరిపోయే స్టాక్ సిద్ధంగా ఉంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది33 కోట్ల కుటుంబాలకు వంటగ్యాస్ అందేలా దేశీయ ఉత్పత్తి 25 శాతం పెంచారు. హోటళ్లు మూతలు, అధిక కొనుగోళ్లకు ప్రజలు ఆందోళన చెందకుండా పర్యవేక్షణ పెంచారు. చమురు దిగుమతి చేసుకునే దేశాల సంఖ్యను కూడా 27 నుంచి 41 దేశాలకు విస్తరించింది. సౌదీ, యూఏఈ పైప్‌లైన్లు, అమెరికా మార్గాలు ప్రత్యామ్నాయాలుగా పనిచేస్తున్నాయి. పీఎన్‌జీ విస్తరణకు ఆదేశాలు జారీ చేసింది.ప్లాన్ బీ వల్ల ఇంధన ధరలు అదుపులో ఉంటాయి. ఆర్థిక స్థిరత్వం కాపాడుకుంటుంది. రష్యా ఆధారం పెరగడం అమెరికా సంబంధాలకు సవాల్. కానీ, దౌత్య నైపుణ్యంతో భారత్ భద్రత పటిష్టం అవుతోంది. భవిష్యత్తులో వైవిధ్యీకరణ దీర్ఘకాల రక్షణగా మారుతుంది. వ్యూహాత్మక నిల్వలు, వైవిధ్యీకృత దిగుమతి మార్గాలు, పూర్తి సామర్థ్యంతో నడుస్తున్న రిఫైనరీలు దేశాన్ని ఇంధన సంక్షోభం నుంచి కాపాడుతున్నాయి. ప్రజలు ధైర్యంగా ఉండి, పుకార్లకు భయపడకుండా సాధారణ వినియోగం కొనసాగించాలి.




# డీ లిమిటేషన్... ఎవరికి లాభం... ఎవరికి నష్టం




**గుంటూరు – సూర్య వాస్తవం**

డీలిమిటేషన్. కేంద్రం ఇచ్చిన ఒకే ఒక్క స్టేట్‌మెంట్‌తో సీట్ల పెంపు ఆశలు పీక్స్‌కు చేరాయి. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరగడమే కాదు..ఉమెన్ రిజర్వేషన్లు కూడా అమలయ్యే సిచ్యువేషన్ ఉండటంతో..పార్టీల ఈక్వేషన్స్ మారుతున్నాయి. లీడర్ల లెక్కలు తారుమారయ్యే పరిస్థితి ఉందినియోజకవర్గాల పెంపు పొలిటికల్ హీట్‌ను పెంచుతోంది. లోక్ సభతో సహా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేంద్రం.. ఈ పార్లమెంట్ సెషన్‌లోనే బిల్లును తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగడం ఒక ఎత్తు అయితే..మహిళా రిజర్వేషన్లు కూడా అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనతో ప్రస్తుతమున్న 175 స్థానాలు 263కి చేరనున్నాయి. 25 లోక్‌సభ స్థానాలు 38 అవుతాయి. ఈ లెక్కన జిల్లాల వారీగా పెరిగే సీట్లపై లెక్కలు తెరమీదకు వస్తున్నాయ్.సామాజిక సమీకరణాలు..ఉమెన్ రిజర్వేషన్‌ల అమలు పవర్‌ను డిసైడ్ చేయటంలో కీరోల్ ప్లే చేయనున్నాయి. అధికారంలోకి రావటానికి మ్యాజిక్ ఫిగర్ 132 కానుంది. ప్రతిపక్ష హోదా దక్కాలంటే 26 స్థానాలు రావాల్సి ఉంటుంది. మంత్రివర్గ సభ్యుల సంఖ్య 39 వరకు ఉండనుంది. నియోజకవర్గాల పునర్విభజన, మహిళ కోటా ఇంప్లిమెంటేషన్..ఏపీ పొలిటికల్ సినారియోనే మార్చేయనుంఅదనంగా నియోజకవర్గాలు పెరుగుతున్నాయన్న ఆనందం ఒకవైపు ఉంటే, మహిళా రిజర్వేషన్లు నేతలను టెన్షన్ పెడుతున్నాయట. ఏపీలో అసెంబ్లీ సీట్లు 263కి పెరిగితే, ఇందులో 80 సీట్లు మహిళలకు రిజర్వ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఉమెన్ కోటా అమలులోకి వస్తే ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న చాలామంది నేతల నియోజకవర్గాల్లో రిజర్వేషన్లు మారే అవకాశం ఉంది. దాంతో నేతలు లెక్కల్లో బిజీ అయిపోయారు. నియోజకవర్గాల్లో జనాభా లెక్కలపై ఆరా తీస్తూ..ఏయే నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు అత్యధికంగా ఉన్నాయో..ఎక్కడెక్కడ రిజర్వేషన్లు మారే అవకాశం ఉందో పరిశీలిస్తూ..ఇప్పటినుంచే అలర్ట్ అవుతున్నారట.2011 జనాభా లెక్కల ప్రకారం కేంద్రం డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టనుంది. ఇలా చూసినా పలువురు సీనియర్లు, ముఖ్యనేతల స్థానాలు మహిళలకు రిజర్వ్ అయ్యే పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, వైసీపీ అధినేత జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు అత్యధికంగా ఉండటం ఉత్కంఠ రేపుతోంది. ఏపీలో ఓట్లపరంగా అతిపెద్ద నియోజకవర్గం భీమిలి. ఇక్కడ దాదాపు 3 లక్షల 55 వేల ఓట్లు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా అంటే దాదాపు ఒక లక్షా 80 వేల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. గాజువాక, పెనమలూరు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాలు కూడా ఓట్ల పరంగా భీమిలి తర్వాతి స్థానంలో నిలిచాయి. ఈ నియోజకవర్గాల్లో కూడా మహిళా ఓటర్లు అధికంగానే ఉన్నారని చెబుతున్నారు. డీలిమిటేషన్ తర్వాత గాజువాక, పెనమలూరు, విజయవాడ సెంట్రల్ సెగ్మెంట్లు కూడా మహిళలకు రిజర్వ్ అవుతాయా? అనేది చర్చగా ఉందఇక సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 30 వేల మంది ఓటర్లు ఉండగా, ఇందులో మహిళా ఓటర్లు లక్షా 17వేల మంది. ఇక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో రెండు లక్షల 34 వేల ఓట్లు ఉంటే ఇందులో మహిళా ఓటర్లు 1.19 లక్షల మంది. మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గం మంగళగిరిలో మొత్తం ఓటర్లు 2 లక్షల 95 వేలు. ఇందులో మహిళలు లక్షా 51 వేల మంది. ఇక మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ నియోజకవర్గం పులివెందులలో కూడా పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. పులివెందులలో 2 లక్షల 34 వేల మంది ఓటర్లు ఉంటే.. అందులో లక్షా 19వేల మంది మహిళలు ఉన్నారు.రాష్ట్రంలోని మొత్త ఓటర్లలో సగం కంటే ఎక్కువగా మహిళలే ఓటర్లుగా ఉండటంతో..సీనియర్ లీడర్లకు రిజర్వేషన్ల జ్వరం పట్టుకున్నట్లు ఇన్‌సైడ్ టాక్. ఏపీలో చాలా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు పురుషుల కంటే 2 నుంచి 4 శాతం అధికంగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అందుకే సంక్షేమ పథకాలు, రాజకీయ సమీకరణాల్లో మహిళా ఓటు బ్యాంక్‌పై పార్టీలు, నేతలు ఎక్కువ ఫోకస్ చేస్తుంటారని అంటున్నారు. అయితే మహిళలు చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఏర్పడటంతో ఓవరాల్ పొలిటికల్ ఈక్వేషన్స్ మొత్తం మారిపోయే పరిస్థితి కనిపిస్తోంది.ఓ వైపు 175 అసెంబ్లీ సీట్లు 263కు పెరుగుతున్నాయన్న ఆనందం..కొత్త వారికి అవకాశం వస్తుందన్న ఆశలు..అలా ఉండగా..ఉమెన్ కోటా పార్టీలకు, లీడర్లకు టెన్షన్ పుట్టిస్తోంది. కంచుకోట లాంటి తమ నియోజకవర్గాల్లో రిజర్వేషన్లు మారితే పక్కనున్న మరో సెగ్మెంట్‌కు షిఫ్ట్ కావాల్సిన పరిస్థితి. అదే జరిగితే మరో నియోజకవర్గానికి మారితే గెలుపు అవకాశాలు అంత ఈజీగా ఉండకపోవచ్చు. పైగా మహిళలకు 80 సీట్లు రిజర్వ్ కానున్నాయి. 80 మంది బలమైన మహిళా నేతలను పోటీలో పెట్టి గెలిపించుకోవడం కూడా పార్టీలకు సవాల్‌గా మారనుంది. ఒకేసారి రెండు కీలక అంశాలు ఎన్నికల రేసును మార్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. డీలిమిటేషన్‌తో ఎవరి సీట్లు గల్లంతు కాబోతున్నాయో? మహిళా రిజర్వేషన్లతో ఎవరి సీటుకు ఎసరు వస్తుందో..? అటు డీలిమిటేషన్..ఇటు ఉమెన్ కోటా ఎన్నికల ఫలితాలను ఎలా డిసైడ్ చేస్తాయో చూడాలి మరి.

# రేవంత్‌తో కలిసొచ్చేది ఎవరు



**హైదరాబాద్ – సూర్య వాస్తవం**

నియోజకవర్గాల డీలిమిటేషన్ అనే లీక్ రాగానే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమం ప్రకటించేశారు. దక్షిణాదికి అన్యాయం అని పోరాటానికి అందరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. 2026 తర్వాత జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు శిక్షకు గురవుతాయని ఆయన వాదిస్తున్నారు. యాభై శాతం సీట్లను పెంచినా ఉత్తరాది రాష్ట్రాలైన యూపీ, బీహార్ వంటి చోట్ల సీట్లు భారీగా పెరిగి, దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గిపోతే.. రేపటి రోజున ఢిల్లీలో ఎవరు పీఠం ఎక్కాలో నిర్ణయించే శక్తి దక్షిణ భారతం కోల్పోతుందనేది ఆయన ప్రధాన ఆందోళన. దీనిని ఆయన దక్షిణాదిపై ప్రయోగించ బోయే ఆఖరి బుల్లెట్ గా అభివర్ణిస్తున్నారు.రేవంత్ రెడ్డి వినిపిస్తున్న దక్షిణాదికి అన్యాయం అనే వాదనకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ నుండి బలమైన మద్దతు లభించే అవకాశం ఉంది. ద్రావిడ సిద్ధాంతం, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిపై స్టాలిన్ ఇప్పటికే కేంద్రంతో పోరాడుతున్నారు. అయితే ఆయన మళ్లీ అధికారంలోకి వస్తేనే వినిపిస్తారు. ఓడిపోతే.. బీజేపీ భయంతో ఆయన సైలెంట్ గా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. టీడీపీ ఎన్డీఏ కూటమిలో ఉంది. వైసీపీలు బీజేపీకి ఎప్పుడూ సలాం కొడుతూనే ఉంది. జగన్ మోహన్ రెడ్డి కేంద్రంతో ఘర్షణ పడే వైఖరిని ప్రదర్శించకపోవడంతో, ఏపీ నుండి రేవంత్ ఆశించిన మద్దతు లభించకపోవచ్చు. కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వం ఈ విషయంలో రేవంత్‌తో కలిసి నడిచే అవకాశం ఉన్నా ఎన్నికల ఫలితాలే ఎంత బలంగా ఈ మద్దతు లభిస్తుందా అన్నది తేలాల్సి ఉంది.రాజకీయ నాయకుల వాదనలు ఎలా ఉన్నా, ప్రజలు దీనిని ఎలా స్వీకరిస్తారనేదే అసలు ప్రశ్న. అభివృద్ధిలో ముందున్న దక్షిణాది రాష్ట్రాల పన్నుల ఆదాయం ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువగా మళ్ళుతోందనే భావన ఇప్పటికే దక్షిణాది ప్రజల్లో ఉంది. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కూడా తగ్గిపోతుందనే ప్రచారం గట్టిగా సాగితే, ఇది సెంటిమెంట్‌గా మారే అవకాశం ఉంది. ప్రజలు దీనిని తమ ఆత్మగౌరవ సమస్యగా భావిస్తే రేవంత్ రెడ్డి హీరో అవుతారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ దక్షిణాది-ఉత్తరాది అనే విభజన రేఖను రేవంత్ గీయడం పార్టీ అధిష్టానానికి సంకట స్థితిని కలిగిస్తోంది. ఉత్తరాదిలో తిరిగి పుంజుకోవాలని చూస్తున్న కాంగ్రెస్, రేవంత్ వ్యాఖ్యలను బహిరంగంగా సమర్థిస్తే అక్కడ నష్టం జరుగుతుందనే భయం ఉండవచ్చు. అందుకే ఇంకా.. డీలిమిటేషన్ అంశంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో అధికారికంగా స్పందించలేదు. కేంద్రం ఈ బిల్లుపై పూర్తి స్థాయిలో కసరత్తు ప్రారంభించిన తర్వాతే అసలు రాజకీయం ప్రారంభమవుతుంది

# వైసీపీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు

## - రాజకీయ స్థిరత్వం ఉంటే పెట్టుబడులొస్తాయి
## - శాసనసభలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

**అమరావతి – సూర్య వాస్తవం:**

రాష్ట్రంలో వైసిపి మరోసారి అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. శాసనసభలో శనివారం రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై ఆయన మాట్లాడుతూ.. కూటమి నేతలంతా కలిసికట్టుగా, స్థిరంగా ఉంటే వైసిపికి అవకాశం రాదన్నారు. రాజకీయాల్లో స్థిరత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కూటమి నేతల మధ్య అభిప్రాయభేదాలు ఉన్నా అభివృద్ధి, స్థిరత్వంలో రాజీపడకూడదన్నారు. రాజకీయ స్థిరత్వం ఉంటేనే పెట్టుబడులొస్తాయన్నారు. అనైక్యత, స్థిరత్వం లేకపోతే మాత్రం కూటమి ప్రభుత్వం ఇబ్బందులు పడుతుందని, ఈ పరిస్థితి తీసుకురాకూడదని అన్నారు. కూటమి నేతలకు డబ్బు అవసరం లేదని, తనకు సినిమాలు ఉన్నాయని, మిగతా వారికి ఇతర వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి నేరస్తులను ప్రోత్సహించ కూడదన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికిన ఆంధ్రప్రదేశ్ కన్నా భాష ప్రాతిపదికన మిగతా రాష్ట్రాలు ఆవిర్భవించి అభివృద్ధి చెందాయ న్నారు. రాష్ట్రానికి మాత్రం 73 ఏళ్లుగా వివిధ రూపాల్లో అన్యాయం జరిగిందన్నారు.మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు పూర్తయినా 9, 10 షెడ్యూల్డ్‌లలో ఉన్న సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. రాజధాని అమరావతిలో రావడం వల్ల ఈ ప్రాంతంలో భూములు ధరల పెరుగుదల వల్ల ఎంతో మంది రైతులు, పేదలు లబ్ధిపొందారని తెలిపారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను అథోగతి పాల్జేసిన జగన్.. ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.




## ఆసుపత్రి వ్యర్థాల ఉత్పత్తి తగ్గాలి

**- అనంతపురం సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మల్లీశ్వరి**

**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం :**

అనంతపురం ఆసుపత్రిలో అంతిమ వ్యర్థాల ఉత్పత్తి తగ్గించేలా చూడడమే జీరో టు వేస్ట్ లక్ష్యమని సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మల్లీశ్వరి తెలిపారు.స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర మార్చ్ నెల కార్యక్రమం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అనంతపురంలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో విజయ వంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ జీరో వేస్ట్ ప్రధాన సూత్రాలైన చెత్త కు కారణం అయ్యేవాటిని నిరాకరించడం (రిఫ్యూజ్), వ్యర్థాల ఉత్పత్తిని మూలంలోనే తగ్గించడం(రెడ్యూస్), వస్తువులను మళ్లీ మళ్లీ ఉపయోగించడం (రీ యూస్), పునర్వినియోగపరచగల వ్యర్థాలను (రీసైక్లింగ్), వ్యర్థాల నుంచి ఇతర ఉపయోగాలు పొందడం లేదా కొత్త ఉత్పత్తులుగా పునరుద్ధరించడం( రీకవర్), సేంద్రీయ వ్యర్థాలను రాట్ కంపోస్ట్‌గా మార్చి ఎరువుగా ఉపయోగించడం వంటి 6 ఆర్ ల అమలుకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో శుభ్రత అభియాన్, వ్యర్థాల సేకరణ, అవగాహన బ్యానర్లు, పోస్టర్లు ప్రదర్శన మరియు పాల్గొన్నవారందరికీ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున రెడ్డి, ఆర్ ఎం ఓ డా. హేమలత, నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మలా బాయి, శానిటేషన్ సెక్యూరిటీ నోడల్ ఆఫీసర్ డా నారాయణ స్వామి, డైటిషియన్ బాలనరసింహులు, హెడ్ సిస్టర్స్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ సిస్టర్స్, మినిస్టీరియల్ సిబ్బంది ట్రైనింగ్ నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## రామేశ్వరం స్వీట్ హోమ్‌ను ప్రారంభించిన తులసి రెడ్డి



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** సింహాద్రిపురం బస్టాండ్‌లో రామేశ్వరం స్వీట్ హోమ్ ను శనివారం రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వీట్ హోమ్ యజమానులు మోతీ , గౌరీ దంపతులు, వారి కుటుంబ సభ్యులు, భాగవతం సప్తాహం మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, పాతపల్లి చంద్ర,అంగడి శీను,లావనూరు శంకరయ్య, నంద్యాలంపల్లి రాధాకృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపీరెడ్డి రవీంద్రనాథరెడ్డి నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రామేశ్వరం స్వీట్ హోమ్ దిన దినాభివృద్ధి చెందాలని,వినియోగదారులకు నాణ్యమైన స్వీట్ పదార్థాలను అందించాలని ఆకాంక్షించారు.

## టమోటా పంటలను వదిలేసుకుంటున్న రైతులు




**వేముల - సూర్య వాస్తవం :** కూరగాయల ధరలు పడిపోయాయి.సాగు చేసిన రైతులకు కోత కూలి కూడా గిట్టుబాటు కావడం లేదు. ముఖ్యంగా కాకర, బెండ, టమోట రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. కనీసం పంట కోత, మార్కెట్ తరలించే ఖర్చులకు రాబడి సరిపోవడం లేదు. దీంతో రైతులు పంటను వదిలేసుకుంటున్నారు. మరికొందరు తర్వాతి కోతకు అయినా ధర వస్తుందనే ఆశతో ఉన్నారు. టమోటా సాగులో ఎకరాకు విత్తులు మొదలు నాటు, ఎరువులు, పిచికారీ ఖర్చులు పెరిగిపోయాయి.టమోటాలో 90 రోజుల నుంచి కోతలు ప్రారంభమవుతాయి. ఎకరా కోతకు కనీసం 20 మంది కూలీల అవసరం ఉంటుంది. పంటట కోత, గట్టుకు మోయడానికి, గ్రేడింగ్ కోసం కూలీలకు రూ. 6 వేలు అవుతుంది. మార్కెట్ తరలించేందుకు 20 కిలోల బాక్సుకు రూ. 50 ఖర్చు అవుతుంది. తీరా మార్కెట్‌లో బాక్సు రూ. వంద కూడా పలకడం లేదు.

## నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్రప్ప

**పామిడి - సూర్య వాస్తవం**

పామిడి పోలీస్ స్టేషన్ లో శనివారం నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్రప్ప ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడు తూ ప్రజల సహకారంతో ప్రజా సేవే లక్ష్యంగా పోలీస్ స్టేషన్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, అసాంఘిక కార్యక్రమాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



## ముఖ్యమంత్రిగారూ! కొత్త పించన్లు ఎప్పుడు?

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం**

కొత్తగా అర్హులైన వారికి వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లు ఎప్పుడు ఇస్తారని ముఖ్యమంత్రిని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రశ్నించారు. శనివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చి 22 నెలలు అయిందని, ఈ 22 నెలల కాలంలో ఎంతోమంది కొత్తగా వృద్ధాప్య, వితంతు దివ్యాంగుల పెన్షన్లకు అర్హులయ్యారని, వారిని గురించి కూటమి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని తులసి రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2024 మార్చిలో 66 లక్షల 34 వేల 372 మంది పెన్షన్లు పొందారు. కూటమి ప్రభుత్వ హాయంలో 2026 మార్చిలో కేవలం 60 లక్షల 69 వేల 664 మంది పెన్షన్లు పొందారు. అనగా 5,64, 709 మంది పెన్షన్ దారులు తగ్గిపోయారు. 2026 ఫిబ్రవరిలో 60 లక్షల 96,108 మంది పెన్షన్లు పొందగా 2026 మార్చిలో 60 లక్షల 69 వేల 664 మంది మాత్రమే పింఛన్లు పొందారు. అనగా ఒక్క నెలలోనే 26,000 మంది తగ్గిపోయారు. కొందరు చనిపోవడం, ప్రభుత్వం కొందరిని అనర్హులు చేయడం ఇందుకు కారణాలు. వీరి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేయలేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెన్షన్ల కోసం రెండు లక్షల 50 వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఇప్పటికే చాలా ఆలస్యమైంది.కనీసం మే ఒకటో తేదీ నుంచి అయినా కొత్తగా అర్హులైన వారికి వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వాలని తులసిరెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లు కుటుంబంలో ఒకరికి మాత్రమే ఇవ్వడం అన్యాయం.ఇవి కుటుంబ పెన్షన్లు కాదు.ఇవి వ్యక్తిగత పెన్షన్లు. కుటుంబంలో ఎంతమంది వృద్ధులు ఉన్నా,వితంతువులున్నా అర్హులైన అందరికీ పింఛన్లు ఇవ్వాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**50 ఏళ్లకే పెన్షన్ ఎప్పుడు ఇస్తారు?**

కూటమి అధికారంలోకి వస్తే బీసీ, ఎస్సీ,ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది. సూపర్ సిక్స్ హామీలు చేర్చడం జరిగింది అని తులసిరెడ్డి గుర్తు చేశారు.ఈ పథకం కింద దాదాపు 17 లక్షల మంది అర్హులు ఉన్నారు.నెలకు నాలుగు వేల రూపాయలు చొప్పున ఈ 22 నెలల్లో ఒక్కొక్కరికి 88 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఎగొట్టడం జరిగింది. మే 1వ తేదీ నుంచైనా ఈ పథకం కింద అర్హులైన వారందరికీ 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

**అనారోగ్య శ్రీ మారిన ఆరోగ్య శ్రీ**

పేదలకు సైతం కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్యం అందించాలన్న సదుద్దేశంతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించగా కూటమి పాలనలో ఆరోగ్య శ్రీ అనారోగ్య శ్రీ గా మారడం శోచనీయమని తులసి రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ కింద 3000 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి.ఈ బకాయిలు చెల్లించకపోతే ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి ఆరోగ్యశ్రీని బంద్ చేస్తామని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆశ ఈనెల 26వ తారీఖున ప్రభుత్వానికి నోటీస్ ఇచ్చింది. ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలు రు 3000 కోట్లు వెంటనే విడుదల చేయాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**విద్యా దీవెన,వసతి దీవెన**

విద్యా దీవెన పథకం కింద క్వార్టర్కు 700 కోట్ల రూపాయలు చొప్పున 9 క్వార్టర్లకు కలిపి 6300 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. అదేవిధంగా వసతి దీవెన పథకం కింద సంవత్సరానికి 1100 కోట్ల రూపాయలు చొప్పున రెండు సంవత్సరాలకు 2200 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. ఈ రెండింటి కింద కలిపి 8500 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉన్నాయి. కళాశాల యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేక,కరెంటు బిల్లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. కళాశాల యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్ ఇవ్వని కారణంగా విద్యార్థులు పై చదువులకు పోలేక, ఉద్యోగాన్వేషణ చేయలేక ఇబ్బందులు పడుతున్నారు.వీరి బాధలు చూడలేక తల్లిదండ్రులు అల్లాడి పోతున్నారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే విద్యా దీవెన,వసతి దీవెన పథకాల కింద పెండింగ్లో ఉన్న 8500 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యాసంస్థలు 'జీరో వేస్ట్' కేంద్రాలుగా మారాలి"

### అన్నమయ్య జిల్లాను వ్యర్థ రహితంగా రూపొందించాలి

### - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం**

జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు వ్యర్థ రహిత (జీరో వేస్ట్) కేంద్రాలుగా మారాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకుని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు అందరూ కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. శనివారం మదనపల్లి పట్టణం లోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా శుభ్రమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని తెలిపారు. ఈ నెలకు "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్" అనే అంశాన్ని ప్రభుత్వం నిర్ణయించిందని, దానికి అనుగుణంగా విద్యాసంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో వ్యర్థాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని, వాటిని సరైన విధంగా వేరు చేసి నిర్వహించకపోతే పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్, హానికర వ్యర్థాలను వేర్వేరు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కాలేజీలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు,



ప్లాస్టిక్ బాటిల్స్, క్యాంటీన్ వ్యర్థాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని, ప్రతి సంస్థ తమకు సంబంధించిన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి, వాటికి బదులుగా నగదు లేదా వస్తువులు అందించే విధానం అమల్లో ఉందని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించు కోవాలని కోరారు. పర్యాటక ప్రదేశాలు, అడవుల్లో చెత్త పారవేయడం వల్ల కాలుష్యం పెరుగుతోందని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా శుభ్రతను పాటించాలని సూచించారు. శుభ్రత ఒక రోజు కార్యక్రమం కాకుండా రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. విద్యార్థులు ఈ శుభ్రత సందేశాన్ని తమ కుటుంబాలకు, సమాజానికి తీసుకెళ్లి ప్రతి ఇంటిని కూడా జీరో వేస్ట్ కేంద్రంగా మార్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికారులు అందరూ కలిసి స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ, డీఎల్‌డీఓ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో తాజ్ మసూద్, డిప్యూటీ ఎంపీడీవో భారతి, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలోనే

# రాయచోటి మున్సిపాలిటీ అభివృద్ధి

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం**

మున్సిపాలిటీ అభివృద్ధిలో కౌన్సిలర్ల కృషి అభినందనీయమని వైఎస్ఆర్ సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో చైర్మన్, వైస్ ఛైర్మన్, వైఎస్ఆర్ సీపీ కౌన్సిలర్లకు,కో ఆప్షన్ సభ్యులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఆయా వార్డుల అభివృద్ధిలో విశేష సేవలందించిన కౌన్సిలర్ల కృషిని కొనియాడుతూ, వారికి శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమం మొత్తం ఆత్మీయత, గౌరవాభిమానాల నడుమ కొనసాగింది.ఈ సందర్భంగా గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సేవలో కౌన్సిలర్లు చూపిన అంకితభావం, నిబద్ధత నిజంగా ఆదర్శనీయమని అన్నారు. కరోనా మహమ్మారి వంటి కష్టకాలంలో కూడా ప్రజల పక్షాన నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.గత ఐదేళ్లుగా ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన ఈ ప్రజాప్రతినిధులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచిస్తూ, పట్టణ అభివృద్ధి కోసం వారి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. తమ హయాంలో పట్టణంలో శాంతి భద్రతలను పెంపొందించామని, రౌడీ యిజాన్ని అనగాతొక్కామని, కక్ష్య సాధింపులకు ఎక్కడా పాల్పడలేదని ఆయన స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ఏ చిన్న అభివృద్ధి పనులు చేపట్టడం లేదన్నారు.ముందు జరుగుతున్న పనులను పూర్తి చేయలేదన్నారు.కక్ష్యపూరితంగా రాయచోటి జిల్లా కేంద్రాన్ని తీసేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలకు చేరువైతే, వాళ్లే అభిమానించి ఆదరిస్తారన్నారు.రానున్న రోజుల్లో బాగా చదువుకున్న యువత, అభివృద్ధి కాంక్ష ఉన్న వాళ్ళు ఖచ్చితంగా రాజకీయాలలోకి రావాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

**మున్సిపాలిటీఅభివృద్ధి లో కౌన్సిలర్ల కృషి అభినంద నీయం**

**సేవా స్ఫూర్తి కొనసాగించాలి.. ప్రజలతో అనుబంధం నిలబెట్టాలి**

**పదవీకాలం ముగిసిన వైఎస్ఆర్ సిపి కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన**

**వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**





**రాయచోటి అభివృద్ధి ఒక చరిత్ర**

**మున్సిపల్ పాలకవర్గ సహకారంతోనే సాధ్యం**

రాయచోటి పట్టణ అభివృద్ధి గత కొన్నేళ్లలో చారిత్రాత్మక మలుపు తిరిగిందని, ఇది మున్సిపల్ పాలకవర్గం సమిష్టి కృషి ఫలితమేనని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం, 95 రకాల జిల్లా ప్రధాన కార్యాలయాల ఏర్పాటు, మున్సిపాలిటీని గ్రేడ్3 నుంచి గ్రేడ్ 1, తదనంతరం స్పెషల్ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయడం, క్రికెట్ స్టేడియం, నగర వనం, స్టేట్ గెస్ట్ హౌస్ నిర్మాణాలు, రూ16 కోట్ల నిధులతో ఠాణా నుండి చెన్నముక్కపల్లె రింగ్ రోడ్ పరకు నాలుగు వరసల రహదారి, రాయచోటి పట్టణంలోని మదనపల్లి రహదారి విస్తరణ, పట్టణం లోని రింగ్ రోడ్డును నాలుగు వరుసల రహదారిని చేసేపనులకు అనుమతులు మంజూరు,పట్టణంలో రూ 4.15 కోట్లతో గుణ్ణికుంట్ల రహదారి విస్తరణ అభివృద్ధి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర రూ 3.85 కోట్ల నిధులతో టిటి.డి. కళ్యాణమం డపం నిర్మాణం, పట్టణంలో మైనారిటీ సోదరులకు నూతన హంగులతో షాదీఖాన నిర్మాణం కొరకు స్థల కేటాయింపు.రూ40 లక్షల రూపాయలు నిధులతో రాయచోటి పట్టణంలోని షాదీఖానాకు మరమ్మత్తు పనులు, నాలుగు వరుసల రహదారిలో దేశ జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు పట్టణంలో ప్రధాన కూడలన్నింటిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే పనుల పూర్తి,4 అర్బన్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటు,వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి,రూ 2.50 కోట్లతో ఆర్ టి సి బస్ స్టాండ్ విస్తరణ,రూ 23 కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, రూ.1.33 కోట్లతో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణాలు, రూ 1 కోటి నిధులతో రైతు బజార్,రూ 1.08 కోట్ల తో రాయచోటి ఎంపిడిఓ కార్యాలయ భవనం, రూ 98 లక్షలతో డి ఎస్ పి కార్యాలయ భవనం, రూ 2.40 కోట్లతో మున్సిపల్ సభా భవనం,రూ 73 లక్షల నిధుల తో మున్సిపల్ డైట్ పార్క్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడా మైదానం ఏర్పాటు, బాలికల కోసం మూడవ తరగతి నుండి డిగ్రీ వరకు ఒకే ప్రాంగణంలో ఉండేలా గర్ల్స్ హైస్కూల్ అభివృద్ధి, పట్టణ పేదలకు నారాయణరెడ్డిగారిపల్లె వద్ద 6 వేల ఇళ్లతో జగనన్న కాలనీ, మధ్యతరగతి ప్రజలకు ఎం ఐ జి లే ఔట్ మరియు రహదారుల అభివృద్ధి పనులును చేపట్టామని ఆయన వివరించారు.ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత అభివృద్ధి పనులకు భూ కేటాయింపులు

యోగి వేమన యూనివర్సిటీకి 100 ఎకరాలు, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కు 100 ఎకరాలు, కలెక్టర్ బంగ్లా కు కేటాయించిన 5 ఎకరాలు, జేసీ బంగ్లా కు 2 ఎకరాలు,ఎస్ పి బంగ్లాకు 1.5 ఎకరాలు, స్టేట్ గెస్ట్ హౌస్ కు 2 ఎకరాలు, డి ఎస్ పి కార్యాలయానికి 1 ఎకరా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు 0.50 ఎకరాలు, కేంద్రీయ విద్యాలయం కోసం 5 ఎకరాలు, నగరవనం 80 ఎకరాలు, క్రికెట్ స్టేడియం 29 ఎకరాలు, శిల్పారామం 12 ఎకరాలు, జిల్లా పరిషత్ కార్యాలయ 10 ఎకరాలు, సెరికల్చర్ కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు కేటాయింపు, టి టి డి కళ్యాణ మండపం 1.5 ఎకరాలు, షాదీఖానా కు 1.5 ఎకరాలు,ఆర్ టి సి బస్ స్టాండ్ విస్తరణకు 33 సెంట్ల రెవెన్యూ భూమి కేటాయింపులు,శిబ్యాల దగ్గర పరిశ్రమల ఏర్పాటుకు 500 ఎకరాలు, ఆయుష్ కేంద్రానికి భూసేకరణలు జరగడం ఒక చరిత్రగా చెప్పవచ్చునన్నారు .ఈ సమగ్ర అభివృద్ధి అంతా మున్సిపల్ పాలకవర్గం సహకారం వల్లే సాధ్యమైందని, వారి సేవలు చిరస్మరణీయమని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

తాజా మాజీ కౌన్సిలర్లు ఇదే సేవా స్ఫూర్తిని మరింత బలంగా కొనసాగించాలని, నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వాములై పనిచేసినప్పుడే పార్టీపై విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

**కూరగాయలు అమ్ముకునే సాధారణ వ్యక్తిని**

**మున్సిపల్ చైర్మన్ ను చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే**

**తాజామాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా**

కూరగాయలు అమ్ముకునే సాధారణ వ్యక్తిని మున్సిపల్ చైర్మన్‌గా చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి అని తాజా మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష గుర్తుచేశారు. పార్టీ అధినేత వై.ఎస్. జగన్, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తానని స్పష్టం చేశారు. శ్రీకాంత్ రెడ్డి సహకారం, మార్గదర్శనం వల్లే తమ వార్డులను అభివృద్ధి చేసుకున్నాం ...

తాజా మాజీ కౌన్సిలర్లు తమ వార్డుల అభివృద్ధిలో అప్పటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అందించిన సహకారం మరువలేనిదని తాజా మాజీ కౌన్సిలర్లు పేర్కొన్నారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి మార్గదర్శనం, అందించిన సహకారం వల్లే తాము సామర్థ్యంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించగలిగామని, ఆయన నాయకత్వం వల్లే ప్రజల విశ్వాసం పొందగలిగామని తెలిపారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, నిత్యం ప్రజలతో మమేకమై పనిచేయడానికి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి కొనసాగించడానికి తాము సిద్ధమని స్పష్టంగా తెలిపారు.

# అధికారులపై అరోపణలు చేయడం సరికాదు

## టీడీపీ నేత పిపి చెంద్రాయుడు

**వేంపల్లె - సూర్య వాస్తవం**

ఇడుపులపాయి పంచాయతీ పరిధిలోని మారుతి నగర్ లో నీటి ఇబ్బందులను అధికారులు పట్టించుకోలేదని వైసీపీ నేతలు అరోపించడం సరికాదని టిడిపి నేత పిపి చెంద్రాయుడు పేర్కొన్నారు. శనివారం పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు మారుతి నగర్ లో నీటి ట్యాంకర్లుతో టిడిపి నేత పిపి చెంద్రాయుడు నీటిని సరఫరా చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపాఘ్ని నది నుండి ఇడుపులపాయి పంచాయతీలోని మారుతీ నగర్ కు నీటి సరఫరా చేసే పైపు లైను రోడ్డు పనుల కారణంగా దెబ్బతినడం జరిగిందని చెప్పారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి సుధా దృష్టికి తీసుకొని వెళ్లడంతో ఆమె ఆదేశాల మేరకు






మారుతి నగర్ ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రతి రోజూ 5 నీటి ట్యాంకర్లుతో నీటిని సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. పబ్లిసిటీ కోసం తామే నీటి ట్యాంకర్ నీటిని సరఫరా చేస్తున్నట్లు ప్రకటించుకోవడంతో పాటు అధికారులపై వైసీపీ నేతలు అరోపణలు చేయడం మంచిది కాదన్నారు. సేవా చేయాలనే తపన ఉంటే సేవా చేయాలే తప్పా అధికారులపై అరోపణలు చేయరాదని చెప్పారు. 5 రోజుల పాటు అధికారుల ఆదేశాలతోనే ప్రజలకు నీటి దప్పికను తీర్చినట్లు తెలిపారు.

యుద్ధ ప్రాతిపదికన తాగునీటి పైపు లైన్ కు మరమ్మతులు చేసి మారుతీ నగర్ ప్రజలకు అధికారులు పాపాఘ్ని నది నీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.

# దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ

## - వీరభద్రయ్య సేవా కీర్తి - దివ్యాంగులకు సహాయ స్ఫూర్తి అర్బన్ సిఐ శ్రీరామ






**పులివెందుల-సూర్య వాస్తవం :** రిటైర్డ్ పోలీస్ కానిస్టేబుల్ దివంగత రామిశెట్టి వీరభద్రయ్య 12వ వర్ధంతి పురస్కరించుకుని వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక సంస్మరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ శ్రీరామ్, రామిశెట్టి కుటుంబ సభ్యులతో కలిసి వీరభద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మశాంతికై అందరూ రెండు నిమిషాలు పాటించారు. ఈసందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ సమకూర్చిన నిత్యావసర సరుకులు 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా సిఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీరామ్ ని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. మనసున్న పోలీసు అధికారిగా పేరు తెచ్చుకున్న వీరభద్రయ్య జ్ఞాపకార్థం దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించిన రామిశెట్టి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టేట్ సెక్రెటరీ అల్లం రంగనాయకులు, కార్యదర్శి సునీల్, రామిశెట్టి కుటుంబ సభ్యులు టీచర్ సరస్వతి, ప్రణీత్ రాయల్, రీసెర్చ్ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఫౌండేషన్‌లో భాగంగా 'మన ఊరు మనబడి'



**వేంపల్లె - సూర్య వాస్తవం :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం మన ఉరి బడిని కాపాడుకుందాం, కార్యక్రమాన్ని వేంపల్లి మండలం చింతలమడుగు పల్లె గ్రామంలో శనివారం నిర్వహించారు.. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెరుకూరు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని అందుకు అనుగుణంగానే యుటిఎఫ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకు నే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫాం, తల్లికి వందనం పేరుతో ప్రతి యేటా 15,000 రూపాయలు తల్లిదండ్రుల అకౌంట్లో జమవుతాయని, అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పేరుతో వారానికి ఐదు గుడ్లు ప్రతిరోజు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం,రకరకాల కూరగాయల కూరలతో భోజన సౌకర్యం కల్పిస్తుందని వారన్నారు.అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాలలోప్రతి తరగతికి ఒక టీచర్, పాఠాలు బోధిస్తారని వారు తెలిపారు. కావున తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నదని వారు తెలిపారు. అనంతరం కరపత్రాలను పిల్లల తల్లి దండ్రులకు పంపిణీ చేసి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సి.సుదర్శన్, యుటిఎఫ్ నాయకులు పజ్లు, శ్రీనివాసులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జడ్పీ సర్వసభ్య సమావేశంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి





**కడప - సూర్య వాస్తవం :** కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతా రెడ్డి హాజరయ్యారు. ఈ సమా వేశంలో ఆమె పులివెందుల ప్రాంత ప్రజల సమస్యలను, పలు కీలక అభివృద్ధి అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా మౌలిక సదుపా యాల కల్పన, త్రాగునీటి సరఫరా, గ్రామీణ రహదారుల అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో సత్వరమే పూర్తి చేయాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముమ్మరం చేస్తామన్నారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సహకారం, మార్గదర్శకత్వంలో నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని లతా రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సీతా సమేత శ్రీరాముల వారిపట్టాభిషేకం, పుష్పయాగం



**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లెలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీరామనవిమి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాయవరం సుబ్బు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 2వ రోజు ఆలయంలోని శ్రీ సీతా సమేత రాముల వారి పుష్ప యాగం, పట్టాభిషేకం ఆలయ అర్చకులు సువర్ణ కంకణ బిరుదాంకిత ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో శాశ్వత ఉభయదారులు కీ.శే.పినుపోలు సుబ్బారాయుడు కుటుంబ సభ్యులచే నిర్వహించామని తెలిపారు. అంతకముందు ఉత్సవమూర్తులకు అభిషేకం, పట్టాభిషేక శాంతి హోమం, పూర్ణాహుతి, నివేదన, మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి పట్టాభిషేకం, పుష్పయాగం తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు మిట్టా మోహన్ రావు,ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా,ఆర్యవైశ్య మహిళా మండలి,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేములలో 'స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛాంధ్ర'




**వేముల - సూర్య వాస్తవం :** వేముల మండలంలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి సోదరుడు పేర్ల శేషా రెడ్డి పాల్గొని కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో కలిసి స్వచ్ఛతే సేవ - పరిశుభ్రతే ప్రగతి అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించారు.అలాగే తడి-పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ తగ్గించడం, పరిశుభ్రమైన పరిసరాల నిర్మాణం పై చైతన్యం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అందరూ కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి,"మన గ్రామం - మన బాధ్యత, మన పరిసరాలు - మన గౌరవం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ప్రజల కోసం - ప్రజల మధ్య - ప్రజల అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ముందుకుసాగుతోంది.స్వచ్ఛ వేముల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు.

# నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పన

**ఉరవకొండ - సూర్య వాస్తవం**



రూడ్ సెట్ సంస్థలో వచ్చే నెల 2వ తేదీ నుంచి 30 రోజుల పాటు నిరుద్యోగ పురుషులకు ఉచిత సెల్‌ఫోన్ రిపేర్ శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ విజయలక్ష్మి గురువారం తెలిపారు. 18 నుంచి 50 ఏళ్ల లోపు గ్రామీణ నిరుద్యోగ యువకులు ఆధార్, రేషన్ కార్డులతో దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ కాలంలో భోజనం, వసతి ఉచితమని నిరుద్యోగ యువకులు క్రమశిక్షణతో ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని ఆమె పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు అనంతపురం రూడ్ సెట్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు

# గ్యాస్ సిలిండర్ల పంపిణీపై సమన్వయ సమావేశం

**పులివెందుల- సూర్య వాస్తవం :**



పులివెందుల మండలంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీపై సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతపురం ప్రాంతీయ కార్యాలయం సీఆర్ఎమ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో తహసీల్దార్ నజీర్ అహ్మద్, పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్, డీటీ, ఈడీటీ, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అంతరాయాలు లేకుండా సరఫరా నిర్వహించాలని సూచించారు.గ్యాస్ పంపిణీలో పారదర్శకత, సమన్వయం పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే విజయాలు సొంతం

## - డైరెక్టర్ సుమారు స్వామి గుప్తా

**వేంపల్లె - సూర్య వాస్తవం :**



ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో ముందుకెళ్లి, మంచి విద్యను అభ్యసించాలని, విజయాలను సొంతం చేసుకోవాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శనివారం పియూసి-1 విధ్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్యా అందించేందుకు ఆర్జియూకేటీ క్యాంపస్ లను ఏర్పాటు చేసిందన్నారు. జీవితాన్ని మెరుగైన దిశగా అడుగులు వేయాలని, సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. చదువుల్లో రానించి తల్లిదండ్రులకు, క్యాంపస్ కీ మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, సుధాకర్ రెడ్డి, బిన్నీలు పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామికి విశేష పూజలు

**సింహాద్రిపురం- సూర్య వాస్తవం:**



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరో

## నిహారిక నిర్మాత .. పవన్ కల్యాణ్ క్లాప్ ...!



హైదరాబాద్ బ్యూరో : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ మీద నిహారిక కొణిదెల నిర్మిస్తున్న నూతన చిత్రం 'బరి' పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ మీద నిహారిక కొణిదెల నిర్మాతగా యదు వంశీ తెరకెక్కిస్తున్న నూతన చిత్రం 'బరి'. ఈ మూవీకి సంబంధించిన పూజా కార్యక్రమాలను శనివారం నాడు నిర్వహించారు. ఈ సినిమా ప్రారంభోత్సవానికి ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముహూర్తపు సన్నివేశానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టగా మైత్రీ మూవీస్ నిర్మాత నవీన్ యెర్నేని కెమెరా స్విచ్ ఆన్ చేశారు. దర్శకుడు మేర్లపాక గాంధీ, నిర్మాత రాజీవ్ రెడ్డి ఎదుగురు స్క్రిప్ట్ అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం యూనిట్ చిత్రానికి సంబంధించిన విశేషాల్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ తేజ్ మాట్లాడుతూ .... 'నా 'ముకుంద' సినిమా తరువాత మళ్లీ మా బాబారు పవన్ కళ్యాణ్ 'బరి' చిత్ర ప్రారంభోత్సవానికి వచ్చారు. ఆయన చేతుల మీదుగా సినిమా ప్రారంభం కావడం ఆనందంగా ఉంది. నిహారిక నిర్మాతగా నేను హీరోగా చేస్తుండం ఎంతో స్పెషల్‌గా అనిపిస్తుంది. మేం ఇద్దరం కలిసి ఇలా ఒక సినిమా చేయాలనే ఆలోచన ఉండేది కాదు. కానీ వంశీ తెచ్చిన స్క్రిప్ట్ మా ఇద్దరిని ఇలా కలిపింది. వంశీ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఈ టీం మీద ఉన్న నమ్మకంతోనే సినిమాకి ఓకే చెప్పాను. ఆల్రెడీ ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. నేను కూడా వాలీబాల్ ప్రాక్టీస్ చేస్తున్నాను. వచ్చే సంక్రాంతికి 'బరి' సినిమాని బరిలోకి దించబోతోన్నాం' అని అన్నారు.

నిహారిక కొణిదెల మాట్లాడుతూ .... 'మా నాన్న ఫ్యామిలీ మెంబర్లతో సినిమాలు తీశాడు. వాళ్ల అన్నయ్య, తమ్ముడితో సినిమాలు తీశారు. అలా ఫ్యామిలీ మెంబర్లతో చిత్రాలు నిర్మిస్తుంటే ఆ ఫీలింగ్ ఎలా ఉంటుందో నాకు ఈ రోజు తెలుస్తుంది. మా అన్న వరుణ్‌తో మూవీని ఈ రోజు ప్రారంభించడం నాకు చాలా స్పెషల్‌గా అనిపిస్తుంది. మా మూవీ ప్రారంభోత్సవానికి మా బాబాయ్ పవన్ కళ్యాణ్ రావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేయబోతోన్నాం. విలేజ్ డ్రామాగా, స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌లో వంశీ ఈ సారి మరో అద్భుతమైన స్టోరీని చెప్పబోతోన్నారు. 'కమిటీ కుర్రోళ్లు' టీంతో మళ్లీ ఇలా సినిమా చేస్తుండటం నాకు ఆనందంగా ఉంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పేరు పోస్టర్ మీద కనిపిస్తే.. ఈ మూవీ కచ్చితంగా చూడాలి.. కచ్చితంగా బాగుంటుంది అని ఆడియెన్స్‌కి అనిపించేలా చేయడమే నా లక్ష్యం. ఈ సినిమా అందరినీ కచ్చితంగా ఆకట్టుకుంటుంది.' అని అన్నారు.

యదు వంశీ మాట్లాడుతూ .. ''కమిటీ కుర్రోళ్లు' తరువాత ఓ కథను పట్టుకుని ఏడాది తిరిగా. అది వర్కౌట్ కాలేదు. మధ్యలో నాకు వాలీబాల్ బ్యాక్ డ్రాప్‌తో ఓ ఐడియా వచ్చింది. కొంత కథ రెడీ చేసుకున్నా. వాలీబాల్ అని అనుకోవడంతోనే నాకు వరుణ్ మైండ్‌లోకి వచ్చారు. అలా కొంత కథ అయ్యాక మళ్లీ తిరిగి నిహారిక వద్దకే వెళ్లాను. ఆమెకు ఈ కథను నెరేట్ చేసి వరుణ్ కావాలని అడిగాను. పూర్తి కథ సిద్ధం చేసిన తరువాత వరుణ్ అన్న దగ్గరకు వెళ్దామని నిహారిక అన్నారు. అలా మూడు నెలల్లో పూర్తి కథను రెడీ చేసి వరుణ్ గారికి వినిపించాం. ఆయనకి కథ చాలా నచ్చింది. ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేశాం. షూటింగ్ కూడా త్వరగా ఫినిష్ చేసి వచ్చే సంక్రాంతికి మా 'బరి' మూవీని బరిలోకి దించుతాం. నిన్న రాత్రి నాకు వరుణ్ ఫోన్ చేశారు. ఓ గెస్ట్ రాబోతోన్నారు అని నన్ను సర్ ప్రైజ్ చేశారు. పవన్ కళ్యాణ్ పేరు చెప్పగానే నేను షాక్ అయ్యాను. ఈ రోజు ఆయన ఇలా వచ్చి మాలాంటి యంగ్ టీంని ప్రోత్సహించడం, మా వెనుక వరుణ్, నిహారిక వంటి వారు నిలబడటం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

అనుదీప్ దేవ్ మాట్లాడుతూ .. ''కమిటీ కుర్రోళ్లు' కంటే పది రెట్లు ప్రభావం చూపేలా 'బరి'లోని మ్యూజిక్ ఉంటుంది. వంశీ కి కూడా మ్యూజిక్ పట్ల మంచి టేస్ట్ ఉంది. ఈ చిత్రంలోనూ మ్యూజిక్‌కి చాలా స్కోప్ ఉంది. చాలా అద్భుతమైన మ్యూజిక్ రాబోతోంది' అని అన్నారు.

ప్రొడక్షన్ డిజైనర్ చిన్నా మాట్లాడుతూ .. ''బరి' సినిమాలో నేనొక్కడినే సీనియర్ అనుకుంటా. మిగిలిన వారంతా యంగ్ టీం. నిహారిక చాలా మంచి ప్రొడ్యూసర్. వరుణ్‌తో సినిమా చేస్తుండటం ఆనందంగా ఉంది. వంశీ స్టోరీ, ఆయన కాన్ఫిడెంట్ అద్భుతంగా ఉంది. వచ్చే సంక్రాంతికి 'బరి' పెద్ద హిట్ అవుతుంది' అని అన్నారు.

**నటీనటులు :** వరుణ్ తేజ్
**సాంకేతిక వర్గం : కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం:** యదు వంశీ
**నిర్మాత:** నిహారిక కొణిదెల, **ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:** రమేష్ మన్యం
**సినిమాటోగ్రఫీ:** ధనుష్ భాస్కర్, **మ్యూజిక్:** అనుదీప్ దేవ్
**ప్రొడక్షన్ డిజైనర్:** చిన్నా, **ఎడిటర్:** అన్వర్ అలీ
**కాస్ట్యూమ్స్:** ఐశ్వర్య రాజీవ్, **ఆర్ట్:** విష్ణు వర్ధన్ పుల్ల
**రైటర్స్:** వెంకట సుభాష్ చీరాల, ఉత్తమ్ లెక్కల, విక్కీ మా, రంజిత్ మారెడ్డి
**కో - డైరెక్టర్:** రవి శంకర్.డి, **ప్రొడక్షన్ కంట్రోలర్:** బెక్కం రవీందర్
**స్టిల్స్:** వరహాల మూర్తి, **పి.ఆర్.ఒ:** బియాండ్ మీడియా
(సురేంద్ర కె.నాయుడు, ఫణి కందుకూరి)

## చిరంజీవి ఫొటోను 'ఎక్స్'లో పోస్ట్ చేసిన వ్యక్తిపై కేసు



**హైదరాబాద్ :** ప్రముఖ సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి ఫొటోను ఓ వ్యక్తి 'ఎక్స్'లో చిరంజీవి అభిమానులు ఆందోళన చెందేవిధంగా పెట్టడమే కాకుండా దానిని తొలగించాలని విజ్ఞప్తి చేసినా నిర్లక్ష్యం వహించిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. గచ్చిబౌలిలో నివసించే గూడెపు భాస్కర్‌సాయి (22) ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 9 న సూరిబాబు అనే వ్యక్తి 'ఎక్స్'లో చిరంజీవి ఫొటోను ఆయన మరణించినట్లు భావించే విధంగా పోస్ట్ చేశాడు. ఈ విషయం గమనించిన భాస్కర్ సదరు సూరిబాబుకు ఫోన్ చేసి ఆ ఫొటోను, పోస్ట్‌ను తొలగించాల్సిందిగా కోరాడు. ఇందుకు సూరిబాబు నిరాకరించడమే కాకుండా తాను పెట్టిన పోస్ట్‌ను అలాగే కొనసాగించాడు. ఈ ఫొటోను చూసిన వారు తీవ్ర ఆందోళనకు గురికావడమే కాకుండా చిరు అభిమానుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. చిరంజీవి ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఈ పోస్ట్ ఉందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ పోలీసులు ఈ మేరకు సూరిబాబుపై బీఎన్ఎస్ సెక్షన్ 352 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బెంగళూరు బోణి



**- సన్‌రైజర్స్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలుపు**
**- ప్రారంభోత్సవ వేడుకలు లేకుండానే ఐపిఎల్ సీజన్-19 ప్రారంభం**

బెంగళూరు: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-19 నిరాడంబరంగా ప్రారంభ మైంది. ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఎలాంటి ప్రారంభోత్సవ వేడుకలు లేకుండా జనగనమనతో ఈ ఏడాది ఐపిఎల్ సీజన్ మొదలైంది. గత ఏడాది ఆర్సీబీ జట్టు కప్ గెలిచిన సందర్భంగా జరిగిన దుర్ఘటనలో 11మంది అభిమానులు మృతికి సంతాపంగా ఈ ఏడాది ఐపిఎల్ ప్రారంభోత్సవ వేడుకలను రద్దు చేస్తున్నట్లు బిసిసిఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిధర్ బౌలింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. అనంతరం బెంగళూరు జట్టు 15.4ఓవర్లలో కేవలం 4వికెట్లు కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. కోహ్లి (69నాటౌట్)కి తోడు పడిక్కల్(61) అర్ధసెంచరీ లతో రాణించారు. చివర్లో కెప్టెన్ రజత్ పాటిధర్ (31), టిమ్ డేవిడ్(16నాటౌట్) మ్యాచ్‌ను ముగిం చారు. అంతకుముందు టాస్ ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలుత తడబడినా ఆ తర్వాత కోలుకుంది. కెప్టెన్ ఇషాన్ కిషన్(80; 38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లు) ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. హెన్రిచ్ క్లాసెన్(31) జతగా 97 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. చివర్లో అనికేత్ వర్మ(43; 18 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) తనమార్క్ విధ్వంసంతో ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. దీంతో సన్‌రైజర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 201 పరుగులు చేసింది. ఆర్సీబీ పేసర్ జాకబ్ డఫ్ఫీ(3/22), షెఫర్డ్(3/54)కి తోడు భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, సుయాశ్ శర్మకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో భాగంగా బెంగళూరు ఓపెనర్ సాల్ట్(8) నిరాశపరిచినా.. పడిక్కల్-కోహ్లి కలిసి 2వ వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తర్వాత కెప్టెన్ పాటిధర్(31) కూడా రాణించడంతో బెంగళూరు జట్టు 154ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించి బోణీ కొట్టింది.

అభినందన్ సింగ్ అరంగేట్రం

ఐపిఎల్‌లో మరో యువ ఆటగాడు అరంగేట్రం చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) తరపున అభినందన్ సింగ్ ఐపిఎల్‌లో అరంగేట్రం చేశాడు. మినీ వేలంలో రూ.30లక్షల కనీస ధరకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన అభినందన్ సింగ్‌ను కొనుగోలు చేసిన ఆర్సీబీ ప్రారంభమ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ తుది జాబితాలో చోటు కల్పించి సంచలనానికి తెరలేపింది. యుపికి చెందిన పేసర్ అభినందన్ 2024 సీజన్‌కు కోల్‌కతా నైట్‌రైడర్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. కానీ ఆ సీజన్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ తుదిజట్టులో చోటు దక్కలేదు. ఆ తర్వాత దేశవాళీ సీజన్ యుపి లీగ్‌లో లక్నో ఫోల్కన్స్ తరపున అరంగేట్రం మ్యాచ్ ఆడాడు. ఈ సీజన్‌లో మంగేష్ యాదవ్‌తో పాటు అరంగేట్రం చేసే అవకాశం ఉన్న మరో ఆటగాడు అభినం దన్ సింగ్ అని ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్ ప్రకటించి తుది జాబితాలో అతనికి చోటు కల్పించాడు.

స్కోర్‌బోర్డు...

సన్‌రైజర్స్ ఇన్నింగ్స్: హెడ్ (సి)సాల్ట్ (బి)డఫీ 11, అభిషేక్ (సి)జితేశ్ శర్మ (బి)డఫీ 7, ఇషాన్ కిషన్ (సి)ఫిల్ సాల్ట్ (బి)అభినందన్ సింగ్ 80, నితీశ్ కుమార్ రెడ్డి (సి)అభినందన్ సింగ్ (బి)డఫీ 1, క్లాసెన్ (సి)సాల్ట్ (బి)షెఫర్డ్ 31, అరోరా (సి)పడిక్కల్ (బి)సుయాశ్ శర్మ 9, అనికిత్ వర్మ (సి)కోహ్లి (బి)షెఫర్డ్ 43, హర్ష్ దూబే (సి)పడిక్కల్ (బి)షెఫర్డ్ 3, హర్షల్ పటేల్ (సి)పడిక్కల్ (బి)భువనేశ్వర్ కుమార్ 0, డేవిడ్ పేనె (నాటౌట్) 6, ఉనాద్కట్ (నాటౌట్) 4, అదనం 6. (20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 201పరుగులు. వికెట్ల పతనం: 1/18, 2/23, 3/29, 4/126, 5/137, 6/137, 7/167, 8/174, 9/192 బౌలింగ్: డఫీ 4-0-22-3, భువనేశ్వర్ కుమార్ 4-0-31-1, అభినందన్ సింగ్ 3-0-38-1, షెఫర్డ్ 4-0-54-3, సుయాశ్ శర్మ 3-0-28-1, కృనాల్ పాండ్యా 2-0-26-0.

బెంగళూరు ఇన్నింగ్స్: సాల్ట్ (సి)క్లాసెన్ (బి)ఉనాద్కట్ 8, కోహ్లి (నాటౌట్) 69, పడిక్కల్ (సి)క్లాసెన్ (బి)హర్ష్ దూబే 61, పటీధర్ (సి)హర్ష్ దూబే (బి)పేనే 31, జితేశ్ శర్మ (సి)ఉనాద్కట్ (బి)పేనే 0, టిమ్ డేవిడ్ (నాటౌట్) 16, అదనం 18. (15.4ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 203పరుగులు. వికెట్ల పతనం: 1/9, 2/110, 3/163, 4/163 బౌలింగ్: నితీశ్ కుమార్ రెడ్డి 2-0-19-0, ఉనాద్కట్ 3-0-29-1, పేనే 3-0-35-2, హర్ష్ దూబే 3-0-35-1, ఈషన్ మలింగ 2-0-35-0, హర్షల్ పటేల్ 2.4-0-39-0.

## ఐఎస్ఎల్‌కు రూ.2,129కోట్ల బిడ్

**- రాబోయే 20ఏళ్లకు జీనియస్ స్పోర్ట్స్ దాఖలు**






**కోల్‌కతా:** భారత ఫుట్‌బాల్‌కు మంచి రోజులు రానున్నాయి. ఇండియన్ ఫుట్‌బాల్ లీగ్(ఐఎస్ఎల్) కుసుమారు రూ.2, 129 కోట్లకు జీనియర్ స్పోర్ట్స్ బిడ్ దాఖలు చేసింది. ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్ఎల్), ఫెడరేషన్ కప్ మరియు ఇండియన్ ఉమెన్స్ లీగ్ 1, 2కోసం భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఎఐఎఫ్ఎఫ్) రాబోయే 20ఏళ్లకు బిడ్‌లను ఆహ్వానించింది. దీంతో లండన్‌కు చెందిన స్పోర్ట్స్ టెక్నాలజీ సంస్థ జీనియస్ స్పోర్ట్స్ రూ.2,129కోట్ల బిడ్‌ను దాఖలు చేసినట్లు ఎఐఎఫ్ఎఫ్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఐఎస్ఎల్ సీజన్ ప్రారంభ భాగస్వామి అయిన ఫ్యాన్‌కోడ్(సుమారు రూ.1190కోట్లు) వేసిన బిడ్ కంటే ఇది రెట్టింపు. అలాగే 2009లో రిలయన్స్ యాజమాన్యంలోని ఫుట్‌బాల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ లిమిటెడ్(ఎఫ్ఎస్‌డిఎల్)తో కుదిరిన సుమారు రూ.750కోట్లకు మూడురెట్లు అధికంగా ఉంది. ఎఐఎఫ్ఎఫ్ నిబంధనల ప్రకారం ప్రతి ఏటా ఐదు శాతం పెరుగుదల తప్పనిసరి. బిడ్‌లో భాగంగా జీనియస్ స్పోర్ట్స్ రాబోయే 20ఏళ్ల(15ం5) మొదటి ఏడాదికి సుమారు రూ.64కోట్లు చెల్లించాల్సి ఉంటుంది.

తదుపరి 15ఏళ్ల ఫ్యాన్‌కోడ్ క్రింద రూ.36కోట్లు, ఎఫ్ఎస్‌డిఎల్‌కు రూ.50కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. బిడ్‌ను ఎఐఎఫ్ఎఫ్ మార్చి 29న కార్యనిర్వాహక కమిటీ ముందు సమర్పిం చనుండగా.. వాణిజ్య భాగస్వామిపై తుది ప్రకటన విడుదల కావాల్సి ఉంది.

## వివాహ వేడుకలో పాల్గొన్న తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం**

శనివారం వేంపల్లి ఎంఎహెచ్ ఫంక్షన్ హాల్ లో వేంపల్లె కు చెందిన ఇల్లూరు రాణేమ్మ,ఇల్లూరు పుల్లయ్య కుమారుడు రాంప్రసాద్ కు,కడప జిల్లా వల్లూరు మండలం కొప్పోలు గ్రామ వాస్తవ్యులు లక్ష్మీదేవి, జయచంద్ర ల కుమార్తె సౌభాగ్యల వివాహం శాస్త్రోక్తంగా,వైభవంగా జరిగింది.రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,నామా వినయ్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో భార్యాభర్తల బంధం అన్నిటికంటే పవిత్రమైనదని,ఆ బంధానికి వివాహం చట్టబద్ధత, సామాజిక భద్రత కల్పిస్తుందని అన్నారు.

## నేడు విద్యుత్తు అంతరాయం

**- మరమ్మతుల కారణంగా తాత్కాలిక నిలిపివేత**



**వేంపల్లె - సూర్య వాస్తవం**

29తేదీన ఆదివారం వేంపల్లి 132 కెవి సబ్‌స్టేషన్లో ఎమర్జెన్సీ మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 8 గంటలు నుండి 10 గంటల వరకు వేంపల్లె మండలంలో టౌను చుట్టు పల్లెలు మొత్తం మండలమంతా కరెంటు ఉన్నదని ముందస్తు సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తున్నామని, వేంపల్లె మండల ప్రజలు కూడా మాకు సహకరిస్తారని డి ఈఈపి వెంకట నాగేంద్ర తెలియజేశారు.

## గంగ ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం

**- రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి**



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందల పట్టణంలోని సీఎన్ పురంలో నివాసం ఉంటున్న గంగా ప్రసాద్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి శనివారం గంగా ప్రసాద్ భార్య మమతకు 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ గత మూడు రోజుల కిందట శిల్పారామం వద్ద రోడ్డు ప్రమాదంలో గంగా ప్రసాద్ చనిపోవడం జరిగిందని, గంగా ప్రసాద్ కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి కొంత మంది తీసుకు రాగా నేను అక్కడికి వెళ్లి పరామర్శించి భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బాలుడు , అక్ర ము ఫయాజ్, శ్యామ్, మాంజనేయులు' షఫీ, నాగరాజు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

**లయోలా డిగ్రీ కళాశాలలో ఘనంగా**

## వార్షిక క్రీడా, ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు




**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జోజిరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వన నేడు కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు వార్షిక క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క సందర్భంగా క్రీడల యొక్క ప్రాముఖ్యత ఆవశ్యకత మరియు వివిధ రకాల క్రీడలను విద్యార్థులకు పోటీలుగా నిర్వహించి వారిని ఎంతో ఉత్తేజపరిచారు. కళాశాల పిడి నిర్వహించిన పరుగు పందెం కబడ్డీ కోకో వగైరా ఇలాంటి క్రీడలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి నైపుణ్యాన్ని చూపించారు. అంతేకాకుండా కళాశా లలో వివిధ రకాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో పాల్గొని మంచి అత్యున్నతమైన సర్టిఫికెట్లను పొందిన విద్యార్థులకు కళాశాల వేదికగా నేడు కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు శ్రీమతి కళ్యాణి రెడ్డి వెలవలి సుదీర్ వారి ఆధ్వర్యంలో వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు.

# మొక్కజొన్న రైతును ఆదుకోవాలి

**వేముల - సూర్య వాస్తవం:**



మొక్కజొన్నను ఆహార పంటగానే కాక పశువులకు, కోళ్లకు దాణాలలో ప్రధాన ముడి సరుకుగా వాడుతున్నారు. పేలాలు, స్వీట్ కార్న్, బేబీ కార్న్, పాప్ కార్న్, కార్న్ సిరప్, మందులు, రంగులతో పాటు పారిశ్రామిక అవసరాలు కూడా పెరిగాయి. మొక్కజొన్న నుంచి తయారు చేసిన ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలపటంతో ఈ పంటకు డిమాండ్ మరింత పెరిగింది. కానీ ఆ ప్రయోజనాలు రైతుకు దక్కటం లేదు. మొక్కజొన్నను సాగు చేసిన రైతులు ఎకరాకు 30--40 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించారు. గత ఏడాది ప్రభుత్వ సంస్థ మార్క్‌ఫెడ్‌తో సంబంధం లేకుండానే బహిరంగ మార్కెట్లో మొక్కజొన్నకు మంచి ధర పలికింది. క్వింటాల్‌కు 2,400 రూపాయలు కనీస మద్దతు ధరగా ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు ఆ రేటుకు కొనేవారెవరూ లేరు. దళారులకు 1,400నుంచి 1,700 రేటుకి అమ్ముకుంటూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో బహిరంగ మార్కెట్‌లో దళారులు రాజ్యమేలుతున్నారు.కలుపు, ఎరువులు, పురుగు మందులు, రవాణా ఛార్జీలు, కూలి, కౌలుతో సహా వ్యవసా య ఖర్చులు పెరుగుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా ప్రారంభించిన యుద్ధంతో ఎరువులకు రెక్కలు వచ్చాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం సగటు హెక్టార్ సాగు ఖర్చు రూ.1,18,156. కాగా, క్షేత్రస్థాయిలో ఇది మరింత ఎక్కువగా ఉంటోంది. తన జన్యుమార్పిడి మొక్కజొన్నను దిగుమతి చేసుకోవాలని అమెరికా మన దేశంపై ఒత్తిడి తెస్తోంది. నేరుగా ఆహారంగా వాడటానికి అమెరికాలో కూడా దీనిపై అనేక నియంత్రణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మనం ఎటువంటి నియంత్రణ లేకుండా మొక్కజొన్న పంటను దిగుమతి చేసుకుని, మనుషులు, పశువులు ఆహారంగా తీసుకుంటే, ఆ ప్రభావంతో క్యాన్సర్ వస్తే దిక్కెవ్వరు? ప్రభుత్వం మార్క్‌ఫెడ్ సంస్థను రంగంలోకి దింపి కనీస మద్దతు ధర 2400 రూపాయలకు కొనుగోలు చేయడంతో పాటు రూ.500 బోనస్‌గా ఇచ్చి రైతులనుఆదుకోవాలి. దిగుమతులను ఆపివేసి భారత రైతులను రక్షించాలి.

**వ్యర్థ రహిత సంస్థగా మార్చటమే**

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ధ్యేయం

**పులివెందుల - సూర్య వాస్తవం మార్చి 28**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో వ్యర్థ రహిత సంస్థలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పులివెందుల పురపాలక సంఘం కమిషనర్ సి ముని కుమార్ మాట్లాడుతూ ప్రతి సంస్థని వ్యర్థ రహిత సంస్థగా మార్చటం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ధ్యేయమని, అందులో భాగంగా మన దగ్గర ఏర్పడే తడి చెత్తతో కంపోస్టుని తయారు చేసి, పెరటి తోటల పెంపకం పెంపకం చేసి కూరగాయలు ఆకుకూరలు వంటివి పండించుకోవాలని తెలియజేశారు. అంతే కాకుండా పొడి చెత్త అమ్మడం ద్వారా అదనపు ఆదాయవనరు సృష్టించుకోవచ్చునని తెలియ పరిచారు. కంపోస్టు తయారీ పెరటి తోటలు పెంచుతున్న హాస్టల్ వార్డెన్ మరియు విద్యార్థులను అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి సంస్థ ఇదేవిధంగా వ్యర్థ రహిత సంస్థగా మారాలని పిలుపునిచ్చారు. అనంతరం బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర పట్టణ ప్రజలు మెప్మా సిబ్బంది సమక్షంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు రోడ్లమీద చెత్తను పార వేయకుండా మున్సిపాలిటీ సిబ్బందికి అందజేసి పులివెందుల పట్టణ పరిశుభ్రతను కాపాడాలని కోరారు. మెప్మా సిబ్బంది హోమ్ కంపోస్టింగ్‌ను ఏ విధంగా నిర్వహించాలనే విధానాన్ని ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థులు సిబ్బంది, పట్టణ ప్రజలు, మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల షెడ్డు నిర్మాణం



**నంబుల పూలకుంట/కదిరి- సూర్య వాస్తవం**

నంబులపూలకుంట మండల పరిధిలోని జౌకల ప్రాథమికోన్నత పాఠశాలలో 1998,99 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు వివిధ రంగాలలో రాణిస్తూ ఉద్యోగాల విద్య వివిధ ప్రాంతాలలో స్థిరపడి తాను చదివిన పాఠశాలకు నేను సైతం అంటూ ఒక్కొక్కరు ఐక్యమత్యంతో పాఠశాలకు షెడ్డు నిర్మాణం చేపట్టారు, షెడ్డు నిర్మాణం అనంతరం శనివారం సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులైన కుళ్లాయప్ప కు ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ఆయన చేత ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రస్తుత జౌకల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారికి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు, అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల కలయికతో పాఠశాల ప్రాంగణం హర్షద్వానాలతో మారు మ్రోగింది, నేటి విద్యార్థుల సైతం వారికి ఘనంగా స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు వల్లెపు మురళి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమిష్టి కృషితో చాలీచాలని గదులలో పాఠశాలను నిర్వహించడం ఇబ్బందిగా ఉన్న తరుణంలో తాము ఎవరికి తెలియపరచకపోయినా పూర్వ విద్యార్థులు సమిష్టిగా ముందుకు వచ్చి వారు చదివిన పాఠశాలకు మేము సైతం అంటూ పాఠశాల అభివృద్ధి కార్యక్రమాన్ని సొంత ఖర్చులతో నిర్మించడం వారి ఉదా సీనతకు నిర్వచనమని ప్రశంసించారు, భవిష్యత్తులో 8 వ తరగతి ప్రవేశం ఉన్నందున పాఠశాలకు మరిన్ని సౌకర్యాలు అవసరమని ఇలాంటి సేవా కార్యక్రమాలు పూర్వ విద్యార్థుల్లో దానగుణం,సృజనాత్మకత కలిగి ఉన్నందుకు గాను వారిని ప్రత్యేకంగా ప్రశంసలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేమయ్య, రేణుక, రామాంజనేయులు, మోహన్ కుమార్, కమల, అరుణమ్మ, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

## పాల్తూరు అగ్నిప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వైసీపీ ఇన్‌చార్జ్



**ఉరవకొండ –సూర్య వాస్తవం :** విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో నష్ట పోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసాడు. మంటలు అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బందికి, తక్షణమే స్పందించిన విద్యుత్ అధికారులకు, అలాగే మంటలు అదుపులోకి రావడానికి సాయపడిన గ్రామస్తులకి, వైసీపీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ప్రమాదం గురుంచి తెలిసిన వెంటనే అధికారులతో ఫైర్ సిబ్బంది మాట్లాడి మంటలు అదుపులోకి తేవాలని అలాగే వైసీపీ కార్యకర్తలకు ఇలాంటి విపత్కర పరిస్థితిలో రైతలకు సహాయంగా ఉండాలని చెప్పినట్లు తెలిపారు.

## సీఎం పర్యటనతో పీజీఆర్ఎస్ రద్దు

### - డక్కిలి తహసీల్దార్ శ్రీనివాసులు



**డక్కిలి –సూర్య వాస్తవం :** ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరోజు పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో మండల, డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశాలతో సోమవారం ప్రజా సమస్యల పరిస్కార వేదిక రద్దు చేస్తున్నట్లు డక్కిలి తహసీల్దార్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఉదయం నాయుడుపేట లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిట్కో గృహాలు ప్రారంభోత్సవం, సాయంత్రం తిరుపతి మహిళయూనివర్సిటీలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ముఖ్య మంత్రి కార్యక్రమాలు ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం సీఎం పర్యటనలో ఉంటారని కాబట్టి ఈనెల 30న సోమవారం పిజిఆర్ఎస్‌ను రద్దు చేస్తునట్లు మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## పిఆర్‌సి, ఐఆర్ కోసం ఏప్రిల్ 1న నిరాహార దీక్ష విజయవంతం చేయండి


### - యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాసులు




**కదిరి - సూర్య వాస్తవం :** 12వ పిఆర్సి కమిషన్ నియమించాలని, 29శాతం ఐ.ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ఏప్రిల్ 1న ఒకరోజు నిరాహార దీక్ష చేపడుతున్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు మల్లికార్జున, రవివర్ధన్ రెడ్డిలు తెలియజేశారు. ఈ సందర్భంగా28/03/2026 సాయంకాలం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో 11వ పిఆర్సి అమలుతో బాటు, ఆర్థిక ప్రయోజనాలు అందించడంలో వ్యవహరించిన తీరు వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థికంగా తీవ్ర నష్టాలకు గురి కావలసి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలు నెర వేరుస్తుందని గత 2 సం॥లుగా వేచిచూసాము. అడపాదడపా కొన్ని బకాయిలు చెల్లించడం తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. అన్నిటికీ మించి ఉద్యోగులకు 12 వ పి ఆర్సి 01.07.2023 నుండి అమలు కావలసి ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడచినా ఇంతవరకు 12వ పిఆర్ సి కమీషనర్ ను నియమించక పోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ ఉందన్నారు. సకాలంలో డి ఏ లు ఇవ్వకుండా వాయిదా వేయడం,రిటైరు అయినవారికి 18 నెలల కాలంగా గ్రాట్యుటీ, లీవు ఎన్ క్యాష్మెంట్ చెల్లించకపోవడం తదితర సమస్యలపై ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో అసంతృప్తి పెరుగకుండా బడ్జెట్ సమావేశాల నాటికయినా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారికి లక్ష పోస్టు కార్డులు పోస్ట్ చేసాము. దాదాపు 15 వేల మందితో ఫిబ్రవరి 17 వ తేదీన విజయవాడలో ధర్నా చేసాము. అయినా ప్రభుత్వం నుండి కనీస స్పందన లేనందున ఈ క్రింది ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్ల పరిష్కారం కోరుతూ దశల వారి పోరాటానికి యుటిఎఫ్ పిలుపునిచ్చిందని ఇందులో భాగంగా ఏప్రిల్ 1 న జిల్లా కేంద్రం పుట్టపర్తిలో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు, ఈ నిరాహార దీక్షకు ఉద్యోగుల, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్,జిల్లా క్రీడా కమిటీ కన్వీనర్ ఆజమ్ బాషా వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హనీఫ్, ఖాదర్ బాషా, ఖాజా, ఖాజాపీర్, నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, బిట్రా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండండి

### - ఆటను ఆస్వాదించండి



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో యువత బెట్టింగ్‌ల దూరంగా ఉండాలని ఎస్ఐ శివప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రికెట్‌ను కేవలం ఒక క్రీడగా, వినోదంగా మాత్రమే చూడాలి. బెట్టింగ్‌ల మోజులో పడి విలువైన జీవితాలను, కష్టపడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని సూచించారు, ఎవరైనా ప్రత్యక్షంగా గానీ, ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా గానీ బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# మార్చి 30న సీఎం చంద్రబాబు జిల్లా పర్యటన

- టిడ్కో గృహాల ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి
- ప్రారంభోత్సవ
- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**నాయుడుపేట - సూర్య వాస్తవం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 30న ఒక్క రోజు పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా నాయుడుపేట మండలం పుదూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఏపీ టిడ్కో గృహాలను ప్రారంభించి లబ్ధిదారులతో మాట్లాడనున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య మంత్రి ఈ నెల 30న ఉదయం 11.30 గంటలకు దొరవారిసత్రం మండలం నెల్లబల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారని తెలిపారు. అక్కడి నుంచి ఉదయం 11.50 గంటలకు నాయుడుపేట మండలం పుదూరు గ్రామానికి చేరుకుని టిడ్కో గృహాల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గృహాలను పొందిన లబ్ధిదారులతో సీఎం ముఖాముఖి మాట్లాడనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12.40 గంటలకు పుదూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. తదుపరి మధ్యాహ్నం 2.40 గంటలకు నాయుడుపేట మండలం బిరదవాడ గ్రామంలో రాజకీయ ప్రతినిధులతో సమావేశమవుతారని తెలిపారు. అనంతరం సాయంత్రం 4.20 గంటలకు దొరవారిసత్రం మండలం నెల్లబల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి తిరుపతి ఎస్.వి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి బయలుదేరి వెళతారని పేర్కొన్నారు. సాయంత్రం 4.35 గంటలకు అక్కడి హెలిప్యాడ్‌కు చేరుకుని సాయంత్రం 4.45 గంటలకు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించే పి-- 4 కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం సాయంత్రం 6.35 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని విజయవాడకు బయలుదేరి వెళతారని జిల్లా కలెక్టర్ వివరించారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నాయుడుపేట మండలం పుదూరు గ్రామంలో జరుగనున్న కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ శనివారం స్వయంగా పరిశీలించారు. ముందస్తు భద్రతా లైజన్ సమావేశంలో ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేంద్ర రెడ్డి తదితర అధికారులతో కలిసి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిడ్కో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హెలిప్యాడ్ నుంచి సభ వేదిక వరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమం జరుగుతున్న ప్రదేశాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక వైద్య బృందాలతో పాటు అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా హెలిప్యాడ్ నుంచి సభ వేదిక వరకు పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులను అప్రమత్తం చేశారు. సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలను జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి శాఖాధికారులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ పీఆర్సీ సాధన కోసం రిలే నిరాహార దీక్షలు




**కదిరి - సూర్య వాస్తవం :** 12వ పీఆర్సీ లక్ష్యసాధన కోసం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఏప్రిల్ ఒకటి నుండి దీక్షలు చేపడతామని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శులు శనివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 20 నెలలకు కాలం గాను ఉద్యోగ, ఉపాధ్యాయులకు గాను పిఆర్సి గురించి కానీ, ఐఆర్, గురించి కానీ ప్రస్తావన రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు రాలేదని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నిరసనలను వ్యక్తం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి నిరాహార దీక్షలతో తెలియజేయాలని ఉద్దేశంతో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని తెలిపారు, ఏప్రిల్ 1వ తేదీన శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంగా జరగవు నిరాహార దీక్షలకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను ఐక్యం చేస్తూ ఉద్యమ పోరా టానికి శ్రీకారం చుట్టారు, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి 20 నెలలు కావస్తున్న పిఆర్సిపై, ఐఆర్‌పై, మధ్యంతర భృతి బకాయిలపై నోరు మెదపలేదని తీవ్రంగా ఖండించారు. పదవి విరమణ చెందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఆలస్యం కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని తెలిపారు, కూటం ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి చూపించే విధంగా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే సమస్యల పై, ఉద్యమాలను తీవ్రత పెంచుతామని హెచ్చరించారు, ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమస్యలను ప్రభుత్వం త్వరగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని కోరారు, ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ తాహిర్ వలి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్, జిల్లా క్రీడా కమిటీ కన్వీనర్ ఆజం భాషా, వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హనీఫ్, ఖాదర్ భాషా,, ఖాజా, ఊఖాజా పీర్, నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, బిట్టా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో పెద్దకొండప్ప కాలనీ, ఋషి కాలనీ

### వీధు దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు



**పులివెందుల –సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని పెద్దకొండప్ప కాలనీ, ఋషి కాలనీలలో గత ఐదు రోజులుగా వీధి దీపాలు వెలుగుక ఆ ప్రాంత వాసులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. రాత్రివేళ బయటికి రావాలంటే విషపురుగుల బారినపడే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాలలో గుర్తుతెలియని వ్యక్తులు తిరుగుతున్నారని ఇప్పుడే దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని , వారంటున్నారు. మేము ఏమైనా ఇంటి పన్నులు చెల్లించలేదా మున్సిపాలిటీ అధికారులు ఇంత చిన్నచూపు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధిదీపాలను వెలిగే విధంగా చూడాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

### - గంగా ప్రసాద్

### - టిడ్కో గృహాల ప్రారంభానికి భారీగా తరలిరావాలి

### - టీడీపీ నేత కొండేపాటి గంగా ప్రసాద్ పిలుపు



**నాయుడుపేట-సూర్య వాస్తవం :** ఈనెల 30వ తేదీన నాయుడుపేట పట్టణం సమీపంలోని బిరదవాడ వద్ద నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటనను ఘనంగా విజయవంతం చేయాలని టిడిపి నేత, ప్రముఖ పారిశ్రా మికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నిజం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టిడ్కో గృహాల నిర్మాణం ఒక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. నాయుడుపేట ప్రాంతంలో నిర్మించిన టిడ్కో గృహ సము దాయాలను సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రారంభించేందుకు రావడం ప్రాంత ప్రజలకు గర్వకారణమని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలను సమీకరించాలని పిలుపునిచ్చారు. సీఎం పర్యటన సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కూడా సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిర సనం భేటి విజయభాస్కర్ రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ రఫీ, నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర'లో ఎంపీడీవో తేజోస్నా, డిప్యూటీ ఎంపిడిఓ



**పామిడి - సూర్య వాస్తవం :** పామిడి పంచాయతీలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, "సోర్స్ సిగ్రిగేషన్ అండ్ జీరో వేస్ట్ లిఫెస్టైల్స్ "అను థీమ్ క్రింద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిలో 100శాతం తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, ఇంటిలో చెత్త కంపోస్టింగ్, పాఠశాలలలో, కార్యాలయాలలో జీరో వేస్ట్ నిర్వహణ గురించి అవగాహన కార్యక్రమములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.డి.ఓ విజయలక్ష్మి , తేజోస్నా ,డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమ నాయుడు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయలసీమను రాష్ట్రం లేదా
# కేంద్ర పాలిత ప్రాంతంగా తీర్మానం చేయాలి

**- రాయలసీమ పాలకులు మోడీపై ఒత్తిడి తేవాలి**
**- డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి**



**కడప - సూర్య వాస్తవం :** పార్లమెంట్ (లోకసభ, రాజ్యసభ) సమావేశాలు ఎప్పుడు జరిపినా అఖిలపక్ష సమావేశాలుఎప్పుడు జరిపినా కూడా క్యాబినెట్లో బిల్లు ప్రవేశపెట్టి రాయలసీమను కేంద్రపాలిత ప్రాంతంగా 2029 సంవత్సరము ముగిసేలోపల ఏర్పాటు చేయడమా లేక 1951 సం అప్పటి మద్రాసు రాష్ట్రంలో వున్నటు వంటి, కడప,కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, వేలూరు, కృష్ణగిరి, బళ్ళారి, రాయ చూరు, చిత్రదుర్గ, కోలార్తో కలిపి 12 జిల్లాలతో ప్రత్యేక రాయలసీమ ప్రాంతంగా ఆమోదించి తీర్మానము చేయుట.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ననుసరించి 12 జిల్లాలతో కలిపి కేంద్రపాలిత ప్రాంతంగా (రాయలసీమ) పార్లమెంట్ (లోకసభ, రాజ్యసభ) సమావేశాలలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి తీర్మానం చేసి యీ ప్రాంత ప్రజల మనోభావాన్ని గౌరవించండని, అలాగే రాయలసీమ పాలకులు మోడీపై ఒత్తిడి తేవాలని ప్రధానమంత్రి మోడీకి రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్. కుంచం వెంకటసుబ్బారెడ్డి లేఖ రాశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ ప్రకారం 3 కొత్త రాష్ట్రా ఏర్పాటు లేదా ప్రస్తుతము వున్న రాష్ట్రాలలో, ప్రాంతాలలో మార్పులు, చేర్పులు, సరిహద్దులలో మార్పులు, పేర్లలో మార్పుకు సంబంధించిన అంశంపై ఎవరికి అధికారం వుందో వివరిస్తుంది. పార్లమెంటు చట్టం ద్వారా యీ క్రింది అధికారాలను కలిగి వుందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 (ప్రైవేట్ బిల్లు) స్పష్టం చేస్తున్నది. ప్రస్తుతము వున్న రాష్ట్రంలోని ఒక ప్రాంతాన్ని వేరుచేసి గాని, రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలను కలిపిగాని, ఒక రాష్ట్రం భూ భాగానికి మరో ప్రాంతాన్ని కలిపి గాని కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవచ్చు.ఏదైనా ఒక రాష్ట్ర భూభాగాన్ని విస్తరించడం ద్వారా గానీ, ఏదైనా ఒక రాష్ట్ర భూభాగాన్ని తగ్గించడం ద్వారా గానీ,ఏదైనా ఒక రాష్ట్ర సరిహద్దుల్ని మార్చడం ద్వారా గానీ, ఎదైనా ఒక రాష్ట్ర పేరును మార్చడం ద్వారా గానీ, రాష్ట్రం ఏర్పాటు చేసేందులకు రాష్ట్రపతి సిఫారసు మేరకు పార్లమెంటులో బిల్లును ప్రవేశపెడతారని తెలిపారు. శ్రీ బాగ్ ఒప్పందం చరిత్రలో కలుక్కు మంటున్న జ్ఞాపకం. రాయలసీమకు జరిగిన అన్యా యానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. నీటి విషయ ములో వివాదం ఏర్పడితే రాయలసీమకే ప్రాధాన్యత యివ్వాలని రాయలసీమ, కోస్తా జిల్లాలకు సమాన సంఖ్యలో శాసనసభ స్థానాలు కేటాయించాలని రాజధాని కానీ, హైకోర్టుగానీ, రాయలసీమ వాసులు దేనినైతే కోరుకుంటారో దానినే రాయలసీమలో ఏర్పాటు చేయాలని కోరారు. కర్నూలులో వున్న రాజధాని కోస్తా జిల్లాలకు వెళ్ళిపోయింది. హైకోర్టు అక్కడికే, ఎయిమ్స్ అక్కడికే, వ్యవసాయ విశ్వవిద్యాలయం అక్కడికే, ఇండస్ట్రియల్ కారిడార్ అక్కడికే,రాయలసీమ వాసులు ఋతుపవనాలకే కాదు, తరతరాలుగా పాలకులకు కూడా సవతి బిడ్డలయ్యారు. ఈ అన్యాయము ఇలాగే కొనసాగితే రాయలసీమ భవిష్యత్తు ఏమిటి? కళ్ళల్లో ఇంకా నీరు ఇంకకుండా వుంటే, గుండే తడి ఆరకుండా వుంటే రండి, రాయలసీమ భవిష్యత్తు. గురించి చర్చిద్దాం. ఏం చేయాలో ఆలోచిద్దాం. మన వాణి ఏమిటో ముక్తకంఠంతో వినిపిద్దామన్నారు.

# పదవీకాలం ముగిసిన
# మున్సిపల్ కౌన్సిలర్లకు ఘన సన్మానం

**- సత్కరించుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**






**రాయచోటి-సూర్య వాస్తవం:** రాయచోటి పట్టణాన్ని ప్రగతి పథంలో నడిపించిన మునిసిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ఛైర్మన్, వైస్ ఛైర్మన్, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పట్టణంలోని చిత్తూరు రోడ్డు వైపు ఉన్న ఫయాజ్ ఫంక్షన్ హాల్లో శనివారం 34 మంది కౌన్సిలర్లు, ముగ్గురు కోఅప్షన్‌లకు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రం రాయచోటి కావడంతో జిల్లా ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు తమ వంతు సేవలు అందించిన పాలక వర్గానికి, పట్టణ సుందరికరణ, పార్కుల నిర్మాణం, వివిధ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అనుమతులు విషయంలో వేనుకాడకుండా త్వరితగతిన పూర్తి చేసిన పాలకవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతాభివందనములు తెలియజేసుకున్నారు. ఒక్క పక్క కరువు, మరో పక్క కరోనా వేంటాడితే చిరు వ్యాపారులు, రైతులు ఇబ్బంది పడకుండా గెట్ వసూలు రద్దు చేసిన పాలకవర్గమని ఆయన గుర్తు చేశారు.కేవలం అబివృద్ధి పై దృష్టి సాధించడం వల్ల అవినీతి, కబ్జాలు, దౌర్జన్యాలు, దాడులు అనేవి తేలియకుండ పోయాయని ఆయన చెప్పారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కబ్జాలు, దౌర్జన్యాలు, దాడులు తేలిశాయి. మునిసిపల్ సభ భవనం, ఎంఐజి లేఅవుట్, స్టేడియం, గున్నికుంట్ల మార్గం, మదనపల్లి రోడ్డు, సుండుపల్లి రోడ్డు, లలో సుందరికరణ లైటింగ్, పలు సర్కిల్స్ ల అభివృద్ధి. మూడేళ్లలో కనివీని ఎరుగని రీతిలో కష్టపడింది పాలవర్గమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నివేదికపై సన్మాన గ్రహీతలైన కౌన్సిలర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాయచోటి ను అభివృద్ధి పథంలో నడిపించామని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అడగడుగునా అభివృద్ధికి ఆటంకం, ఇబ్బందులు తలేత్తాయని చెప్పారు. పుట్టిన గడ్డకు సేవ చేసుకోనే భాగ్యం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

## ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన దుండగులు

**- బంగారు, నగదు అపహరణ**
**- బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** గుర్తు తెలియని దుండగులు ఓ ఇంట్లో చోరికి పాల్పడినట్లు బాధితురాలు పోలిసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే స్థానిక శ్లోకా పాఠశాల ప్రాంతంలో బాధితురాలు షేక్ అఖిల నివాసముంటున్నారు. బాధితురాలు కడప సమీపంలోని కొప్పర్తి డెక్సన్ సంస్థ సిసి కెమెరాల విభాగంలో ఉద్యోగం చేస్తున్నారు. భర్త ఇటివల మృతి చెందడంతో వేంపల్లె పట్టణంలోనీ శ్లోకా పాఠశాల ప్రాంతంలోని జమ్మిచెట్టు వద్ద నివాసం ఉంటున్నారు. డెక్సన్ సంస్థలో రాత్రి డ్యూటీ ఉండడంతో శుక్రవారం ఇంటికి బీగాలు వేసి, పిల్లలను తన తల్లి ఇంట్లో వదిలి వెళ్లారు. శనివారం డ్యూటీ నుంచి తిరిగి తన ఇంటికి చేరుకోగా బీగాలు పగులగొట్టి ఉన్న విషయాన్ని గుర్తించి తన తల్లిని పిలిపించి ఇంట్లోకి వెళ్లారు. బీరువా పగలగొట్టి బంగారు, వెండి తో పాటు రూ.50 వేలు నగదు అపహరణ చేసినట్లు గుర్తించారు. దీంతో ఆమె పోలిసులను ఆశ్రయించగా, సంఘటనా స్థలానికి పోలిసులు చేరుకుని పరిసరాలను పరిశీలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవస్థాన భూములను ఆక్రమణకు గురి చేస్తే ఉపేక్షించేది లేదు

**- దేవస్థాన ఛైర్మన్ పీవీ రమణ**




**వేంపల్లె - సూర్య వాస్తవం :** శ్రీ వృషభలేశ్వర దేవస్థాన ఛైర్మన్ పీవీ రమణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేవస్థాన భూములు, గదులు ఎక్కడ గాని అక్రమాలకు గురి చేస్తే ఉపేక్షించేది లేదు అని తెలిపారు. అలాగే అక్రమంగా దేవుడు సొమ్ము తిన్నవాడు ఎవరు ముందుకు రారని తెలుపుతూ కొంతమంది వృషభలేశ్వర దేవస్థాన భూములను అక్రమంగా కబ్జా చేస్తున్న విషయం తెలిసిన వెంటనే, కార్య నిర్వహణ అధికారిని మరియు దేవస్థాన కమిటీ సభ్యులను పంపి అక్రమనకు గురి కాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దేవస్థానం సంబంధించిన భూముల సర్వే నెంబరు 1లో వృషభలేశ్వర దేవస్థానం చుట్టూ ప్రాంతంలో 128 ఎకరాల దేవుని మన్యం ఉన్నట్లు తెలియజేశారు. ఈ విషయాన్ని కార్యనిర్వాహణ అధికారి దృష్టికి తీసుకుపోగా, కార్యనిర్వాహణాధికారి సుభాష్ మాట్లాడుతూ భూము లకు సంబంధించి గతంలో సర్వే చేసే అందుకు వేంపల్లి తహశీల్దార్‌కు అర్జీ కూడా ఇవ్వడం జరిగింది అని అలాగే అతి త్వరలో దేవస్థాన భూములకు సర్వే చేయించి సంబంధిత భూముల చుట్టూ ఫినిషింగ్ ఏర్పరచడం జరుగుతుందని మీడియా సమావేశంలో తెలియజేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**పులివెందుల క్రైమ్ -సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని స్థానిక రింగ్ రోడ్డు, రంగనాయక స్వామి ఆలయ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండటం స్థానికంగా కలకలం రేపింది. సుమారు 45 నుండి 50 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి మృతదేహం రోడ్డు పక్కన పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సదరు వ్యక్తి మరణానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండటంతో వడదెబ్బ (ాబఅర్తీశీఎవ) వల్ల చనిపోయాడా? లేక అతిగా మద్యం సేవించడం వల్ల అనారోగ్యంతో మృతి చెందాడా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## కర్నూలు పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా ప్రభాకర్ రెడ్డి



**అనంతపురం - సూర్య వాస్తవం :**అనంతపురంలో పంచాయతీరాజ్ శాఖ పీ.ఆర్.ఐ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎస్.ఈ)గా పని చేస్తున్న జి.ప్రభాకర్ రెడ్డికి సూపరింటెండెంట్ ఇంజినీర్(ఎస్.ఈ)గా పదోన్నతి లభించింది. ఆయన్ను కర్నూలు జిల్లా పీ.ఆర్. సూపరింటెండెంట్ ఇంజినీర్(ఎస్.ఈ)గా నియమించారు. ఈ మేరకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 31న ఆయన ఈఈ బాధ్యతల నుంచి రిలీవ్ అయి, ఏప్రిల్ ఒకటిన కర్నూలు ఎస్.ఈ గా బాధ్యతలు చేపడతారని సమాచారం. విధి నిర్వహణలో ముక్కుసూటిగా పని చేస్తూ.. సౌమ్యుడిగా, మృదు స్వభావిగా, సమర్థవంతమైన అధికారిగా ప్రభాకర్ రెడ్డి గుర్తింపు పొందారు. ఈఈగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తన పరిధిలో ఏ ఒక్క పనీ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయించి, అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధుల మన్ననలు పొందారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం.. పదోన్నతి కల్పించి కర్నూలు ఎస్.ఈగా అవకాశం కల్పించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న ఎస్.ఈ ప్రభాకర్ రెడ్డికి పీఆర్ అనంతపురం సబ్ డివిజన్ -1, 2 డీఈఈలు కె.లక్ష్మీనారాయణ, జింకల కృష్ణజ్యోతి, క్వాలిటీ కంట్రోల్ విభాగం డీఈఈలు లోకన్న, గోపాల్ నాయక్ అభినందనలు తెలిపారు.

## జీజీహెచ్ ఫోరెన్సిక్ మెడిసిన్ మార్చురీ విభాగానికి డీప్ ఫ్రీజర్ వితరణ

**- మోబిస్ ఇండియా సేవలను అభినందించిన జిల్లా కలెక్టర్ ఆనంద్**



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం :** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శనివారం ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బాడీ ఫ్రీజర్ల సదుపాయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మోబిస్ ఇండియా అధినేతలు జిజిహెచ్ లోని మార్చురీ విభాగానికి అవసరమయ్యే డీప్ ఫ్రీజర్ లను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ కింద అందించారని, మరింతమంది దాతలు ముందుకు వచ్చి జిల్లా పెద్దాసుపత్రి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. జిల్లా వాసులకు ఫోరెన్సిక్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్న డిపార్ట్మెంట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.మల్లేశ్వరి, ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత, ఫారెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ శంకర్ ఈ కార్యక్రమంలో మోబిస్ ఇండియా అధినేతలు పిఎన్. శ్రీనివాస్, సింధూజను జ్ఞాపికలతో శాలువాతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కరించారు. కార్యక్రమంలో ఫోరెన్సిక్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గాలేటి చంద్రశేఖర్, ఆలంబన జనార్ధన్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు ఓలేటి రత్నమయ్య, ఫోరెన్సిక్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి విష్ణువర్ధన్, డాక్టర్ వినీల్ రాజ్, డాక్టర్ భార్గవ రాజు పాల్గొన్నారు.

## వనభోజన కార్యక్రమం నిర్వహించిన గ్రామ ప్రజలు

**శింగనమల- సూర్య వాస్తవం :** సింగనమల మండలం ఆకులేడు గ్రామం నందు శ్రీరామనవమి సందర్భంగా గ్రామ ప్రజలందరూ వనభోజన కార్యక్రమం జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఆకులేడు గ్రామంలో పూర్వం నుంచి అనాదిగా వస్తున్న ఆచారం గ్రామ ప్రజలందరూ ఊరి పొలిమేర వరకు వెళ్లి తిరిగి ఊరి నడిబొడ్డున బొడ్రాయికి నిండు చెమ్మ నీళ్ళు సమర్పించి ఇంటికి వచ్చి తమ ఇళ్లలో టెంకాయలు కొట్టుకొని చేసుకున్న వంటలు తీసుకెళ్లి గ్రామ ప్రజలందరూ హిందూ సాంప్రదాయపద్ధంగా భక్తిశ్రద్ధలతో కలిసికట్టుగా వన భోజన కార్యక్రమం చేసుకున్నారు. ఇలా చేసుకున్నందుకు మా గ్రామంలో పాడిపంటలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరము శ్రీరామనవమి పండుగ తర్వాత ఈ వన భోజన కార్యక్రమము తరతరాలుగా చేపట్టినట్లు గ్రామ ప్రజలు తెలిపారు జైశ్రీరామ్.

